## మహారాష్ట్రలో ముగిసిన ప్రచారం....

మహారాష్ట్ర, జార?ండ్‌లో హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం సోమవారంతో ముగిసింది. బుధవారం జరిగే పోలింగ్‌పైనే దేశం దృష్టి కేంద్రీకృతమైంది. శివసేన(ఉద్ధవ్ థాకరే వర్గం), ఎన్సీపీ(శరద్ పవార్), కాంగ్రెస్‌తో కలిసి మహావికాస్ అఘాడీ పేరుతో పోటీ చేస్తుండగా, శివసేన(షిండే), ఎన్సీపీ(అజిత్‌పవార్), బీజేపీ కలిసి మహాయుతి పేరుతో పోటీ చేస్తున్నాయి

# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## కాగ్ చీఫ్‌గా సంజయ్ మూర్తి...

న్యూఢిల్లీ, నవంబరు 18: కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) చీఫ్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ మూర్తి నియమితులయ్యారు. ప్రస్తుత కాగ్ చీఫ్ జీసీ ముర్ము పదవీకాలం బుధవారంతో ముగియనుంది. ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన సంజయ్.. 1989లో ఐఏఎస్‌కు ఎంపికై.. హిమాచల్ క్యాడర్‌లో సేవలందించారు.ంది.

సూర్యాపేట | మంగళవారం | 19-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 288 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## నేడు వరంగల్ జిల్లాలో ....
# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

## ఓరుగల్లు వేదికగా ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్..

- సీఎం రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ ను ఈ మేరకు ఖరారు
- ఇందిర మహిళా శక్తి స్టాల్స్ సందర్శన
- 22 జిల్లాలలో ఇందిర మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపన
- కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్18,(నిజం చెపుతాం) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రేపు వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు వేడుకలలో ఆయన వరంగల్ జిల్లా కేంద్రంగా పాల్గొననున్నారు.రేపటి సీఎం రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ ను ఈ మేరకు ఖరారు చేశారు. రేపు వరంగల్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన రెండు గంటల 30 నిమిషాలకు కూడా గ్రౌండ్స్ హెలిపాడ్ ప్రాంతానికి చేరుకోవడంతో ప్రారంభమవుతుంది.కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డిఅక్కడి నుంచి 2 గంటల 30 నిమిషాల నుంచి మూడు గంటల 10 నిమిషాల వరకు కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభిస్తారు. ఆపై అక్కడ ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీని సందర్శిస్తారు. మూడు గంటల పది నిమిషాల నుంచి మూడు గంటల 20 నిమిషాల వరకు ఆర్ట్స్ కళాశాలకు రోడ్డు మార్గంలో వెళతారు.ఇందిర మహిళా శక్తి స్టాల్స్ సందర్శన3 గంటల 20 నిమిషాల నుంచి 3 గంటల 50 నిమిషాల వరకు ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్వయం సహాయక మహిళా సంఘాల ఇందిర మహిళా శక్తి స్టాల్స్ ను సందర్శించి అక్కడ మహిళలతో మాట్లాడుతారు. ఆపై అక్కడ నుండి సభా వేదిక వద్దకు చేరుకుంటారు. సభా వేదిక పైన రాష్ట్ర గీతాలాపనతో పాటు, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొంటారు. 22 జిల్లాలలో ఇందిర మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపనఅనంతరం వేదిక పైన తెలంగాణ రాష్ట్ర సిఎస్ శాంతి కుమారి స్వాగత ప్రసంగం చేస్తారు. అనంతరం 4 గంటల నుండి 4 గంటల 20 నిమిషాల వరకు మంత్రులు మాట్లాడతారు. 4 గంటల 20 నిమిషాల నుంచి 4 గంటల 30 నిమిషాల వరకు 22 జిల్లాలలో ఇందిర మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపన చేస్తారు.రేవంత్ రెడ్డి ప్రసంగంఅనంతరం ట్రాన్స్ జెండర్ క్లినిక్ లను ప్రారంభిస్తారు. వీటితోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. అనంతరం నాలుగు నెలల నుండి 4 గంటల 40 నిమిషాల వరకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతారు. 4 గంటల 40 నిమిషాల నుండి 5 గంటల వరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు.

## ప్రధాని వ్యాఖ్యలను
# ఖండించిన రాహుల్‌గాంధీ

- మోదీ ఇచ్చిన 'సేఫ్' నినాదాన్ని ఖండించారు.
- 'పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసమే మోదీ సర్కార్ పని చేస్తోంది
- "నిన్న ఆమ్‌ఆద్మీకి గుడ్‌బై.. నేడు భాజపాలో చేరిన కైలాశ్ గహ్లోత్"



దిల్లీ,నవంబర్18,(నిజం చెపుతాం): ప్రధాని నరేంద్రమోదీ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేయడంపై ఆ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు.మోదీ ఇచ్చిన 'సేఫ్' నినాదాన్ని ఖండించారు. ముంబయిలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ప్రధానిపై విమర్శలు గుప్పించారు.మహారాష్ట్ర, ఝార?ండ్ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. 'ఏక్ హై తో సేఫ్ హై' (ఐక్యంగా ఉంటేనే మనమంతా సురక్షితంగా ఉంటాం) అని ప్రజలకు పిలుపునిచ్చారు. దీనిపై రాహుల్ గాంధీ స్పందిస్తూ.. "పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసమే మోదీ సర్కార్ పని చేస్తోంది. పేదల గురించి వారికి ఎలాంటి ఆలోచన లేదు. ధారావిలోని నివాసితుల ప్రయోజనాలను విస్మరించారు. మహారాష్ట్రలో ఎంవీఏ కూటమి అధికారంలోకి వచ్చాక అక్కడి ప్రజలకు భూములను తిరిగి అప్పగిస్తుంది" అని రాహుల్ హామీ ఇచ్చారు."నిన్న ఆమ్‌ఆద్మీకి గుడ్‌బై.. నేడు భాజపాలో చేరిన కైలాశ్ గహ్లోత్"ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే వారికే ప్రాజెక్టులను అప్పగించాలంటూ కేంద్ర ఏజెన్సీలు పారిశ్రామికవేత్తలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయని కాంగ్రెస్ నేత ఆరోపించారు. "ప్రధాని ఇచ్చిన సేఫ్ నినాదంపై ఒక సందేహం ఉంది. ఐక్యంగా ఉంటేనే సురక్షితం అన్నారు. ఇక్కడ ఎవరి సురక్షితంగా ఆయన మాట్లాడారు" అని ప్రశ్నించారు. ధారావిలో రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ టెండర్ల ప్రక్రియ కొందరి ప్రయోజనల కోసమే రూపొందించారు అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

# మణిపుర్‌కు అదనపు బలగాలు..

## అమిత్ షా మరోసారి సమీక్ష



ఇంఫాల్,నవంబర్18,(నిజం చెపుతాం): ఈశాన్య రాష్ట్రం మణిపుర్ లో కొంతకాలంగా హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. తాజా పరిస్థితులపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.త్వరలో 50 కంపెనీల బలగాలను కేంద్రం మణిపుర్‌కు తరలించనున్నట్లు తెలుస్తోంది. అందుకు మంత్రిత్వ శాఖలో చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా.. మంత్రిత్వశాఖ బృందం త్వరలో రాష్ట్రంలోని కీలక ప్రాంతాలను సందర్శించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా.. మణిపుర్‌లో జాతుల మధ్య వైరం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇటీవల నెలకొన్న పరిస్థితులు హింసాత్మకంగా మారాయి"కోల్‌కతా ఘటన.. నిందితుడి గొంతు వినిపించకుండా పోలీసుల హారన్లు..! "ఇటీవల సీఆర్‌పీఎఫ్ ఎన్‌కౌంటర్‌లో 10 మంది మృతి చెందడం, ఈ క్రమంలోనే మైతెయ్ తెగకు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోవడంతో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. రాష్ట్ర సీఎం బీరేన్ సింగ్‌తో పాటు ముగ్గురు మంత్రులు, ఆరుగురు ఎమ్మెల్యేల నివాసాలపై ఆందోళనకారులు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఇళ్లల్లోకి చొరబడి ఫర్నిచర్, వాహనాలు, ఇతర సామగ్రిని తగలబెట్టారు. ఈ పరిస్థితులపై కేంద్రమంత్రి అమిత్ షా సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చి, శాంతి స్థాపనకు తీవ్రంగా యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే మణిపుర్‌కు బలగాలను తరలించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## చెరువుల రక్షణ కోసం హైడ్రా కీలక నిర్ణయం



హైదరాబాద్,నవంబర్18,(నిజం చెపుతాం) కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మెంబర్ సెక్రటరీ రవితో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పరిరక్షించడం కోసం హైడ్రా... పీసీబీతో కలిసి పని చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో పీసీబీ కార్యాలయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారు... కాల్వలు, చెరువుల్లోకి మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పారిశ్రామిక వ్యర్థాలు డంప్ చేయకుండా ఇరు విభాగాల సిబ్బందితో గట్టి నిఘా పెట్టాలని నిర్ణయించారు. చెరువులు, కాల్వల్లో కలిసే వ్యర్థాలు ఏ కంపెనీ నుంచి వస్తున్నాయో గుర్తించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.త్వరలో పారిశ్రామిక వర్గాలతో సమావేశమై పీసీబీ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పిస్తారు. పారిశ్రామిక వర్గాలతో పాటు పర్యావరణవేత్తలు, విద్యార్థులు, స్థానికులతోనూ సమావేశమై... వీరితో చెరువుల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.

# ఢిల్లీలో కేటీఆర్ కీలక మంత్రాంగం...





హైదరాబాద్,నవంబర్18,(నిజం చెపుతాం) తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారింది. లగచర్ల చుట్టూ ప్రస్తుతం రాజకీయం తిరుగుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ చేరుకున్నారు. లగచర్ల ఘటన పై వరుస ఫిర్యాదులు చేస్తున్నారు. అటు లగచర్ల ఘటనలో జైలులో ఉన్నవారిని బీజేపీ నేతలు పరామర్శించారు. కాంగ్రెస్ లక్ష్యంగా బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయ దాడి తీవ్రతరం చేసారు. ఇక..కేటీఆర్ అరెస్ట్ ప్రచారం వేళ ఢిల్లీ కేంద్రంగా బీఆర్ఎస్ రేవంత్ పై ఒత్తిడి పెంచుతోంది.లగచర్ల దుమారం కొనసాగుతోంది. లగచర్లలో ప్రభుత్వం సంబంధం లేని వారి పైన కేసులు నమోదు చేసిందని బీజేపీ, బీఆర్ఎస్ ఆరోపిస్తున్నాయి. కేటీఆర్ ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీ ముఖ్య నేతలు సైతం ఢిల్లీకి రావటంతో.. అక్కడ లగచర్ల బాధితులతో కలిసి సోమవారం ఉదయం జాతీయ మానవహక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, ఉమెన్ రైట్స్ కమిషన్ చైర్మన్లను కలిసి లగచర్ల ఘటనపై ఫిర్యాదు చేస్తున్నారు. లగచర్ల ఘటన గురించి ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ తో పాటుగా కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ ను కేటీఆర్ లక్ష్యంగా చేసుకుంటున్నారు. గత వారం ఢిల్లీ వెళ్లిన కేటీఆర్ అమృత్ టెండర్లలో స్కాం జరిగిందని కేంద్రమంత్రికి ఫిర్యాదు చేసారు.లగచర్లలో బాధితుల సమస్య పట్టించుకోకుండా ప్రభుత్వం పోలీసుల సహకారంతో గిరిజన మహిళల పైన దాడులు చేస్తూ వారిని అక్రమంగా అరెస్ట్ చేసిందని బీఆర్ఎస్ నేతలు జాతీయ కమిషన్ లకు ఫిర్యాదులు చేస్తున్నారు. బీఆర్ఎస్ కు పోటీగా బీజేపీ సైతం లగచర్ల ఘటన పైన స్పందిస్తోంది. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల గ్రామస్థులను బీజేపీ నేతలు పరామర్శించారు. రేవంత్ ప్రభుత్వ తీరును తప్పు బట్టారు. అయితే, లగచర్లలో చోటు చేసుకున్న పరిణామాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఇప్పటికే అధికారుల పైన దాడులకు కారణమైన వారిని గుర్తించి అరెస్ట్ చేసింది. మాజీ ఎమ్మెల్యే నరేంద్ర రెడ్డి రిమాండ్ రిపోర్టులో కేటీఆర్ పేరు ప్రస్తావనకు రావటంతో కేటీఆర్ అరెస్ట్ ఖాయమనే ప్రచారం సాగింది. అయితే, ఇప్పుడు కేటీఆర్ ఢిల్లీ కేంద్రంగా రేవంత్ ను ఫిక్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో, రానున్న రెండు రోజుల్లో లగచర్ల అంశం కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది.

## 6 గ్యారంటీల అమలులో
# రేవంత్ డకౌట్

హయత్‌నగర్, నవంబరు 18 (నిజం చెపుతాం): ఆరు గ్యారంటీల అమలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డకౌట్ అయ్యారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌లో నిర్వహించిన క్రికెట్ ట్రోఫీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పది సంవత్సరాలలో కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపితే ఒకే సంవత్సరంలో కాంగ్రెస్ వెనక్కు తీసుకుపోయిందని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీల దుకాణాన్ని బందు పెట్టి మూసీ సుందరీకరణ ముందు వేసుకున్నారని విమర్శించారు.కేసీఆర్ హయాంలో మూసీ నది అభివృద్ధి కోసం రూ. 3,800 కోట్లతో 31 మురుగుశుద్ధి కేంద్రా(ఎసటీపీ)లు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.పేదల ఇళ్లు కూల్చి ముఖ్యమంత్రి హిట్ వికెట్ అయ్యాడని ఎద్దేవా చేశారు.

# పవన్ కళ్యాణ్‌పై కార్యకర్త ఫిర్యాదు



అమరావతి,నవంబర్18,(నిజం చెపుతాం) జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఎంఐఎం నేత ముబాషీర్ ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా నగర పోలీస్ కమిషనర్ సీపీ సీవీ ఆనంద్‌కు ట్విట్టర్(ఎక్స్)లో పెట్టారు. హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ వాసులు భారతీయ సంస్కృతిని విమర్శిస్తారు అంటూ పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు చేయడం కరెక్ట్ కాదు. హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ వాసులు భారతీయ సంస్కృతిని విమర్శిస్తారు అంటూ పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు చేయడం కరెక్ట్ కాదు.తమను అవమానించేలా కామెంట్స్ చేసినందుకు ఆయనపై కేసు నమోదు చేయాలని కంప్లైంట్ చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎన్డీయే కూటమి తరపున మహారాష్ట్రలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాందేడ్ జిల్లా దెగ్లూరులో మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఉండే కొందరు నేతలు పోలీసులు 15 నిమిషాల పాటు కళ్లు మూసుకుంటే హిందువులకు మేమేంటో చూపిస్తామని అంటారు. మనకు ఇలాంటి ప్రభుత్వాలు వద్దని.. ఎన్నికల్లో విడిపోయి బలహీనపడదామా? లేకపోతే కలిసి బలంగా నిలబడదామని పవన్ కళ్యాణ్ అన్నారు.విడిపోయి హిందువుల అస్తిత్వాన్ని ప్రమాదంలోకి నెట్టేద్దామా? లేకపోతే కలిసి బంగారు భవిష్యత్తును నిర్మించుకుందామని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీంతో ఎంఐఎం నేత ముబాషీర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.అయితే దీనిపై హైదరాబాద్ సీపీ ఆనంద్ స్పందించారు. దానిపై లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నాం అంటూ ఎంఐఎం నేతకు సమాధానం ఇచ్చారు.

## వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా
## ఛాంపియన్స్ ట్రోఫీ : పీసీబీ ఛైర్మన్

- పాకిస్థాన్ లో ఆడబోమన్న బీసీసీఐ
- బీసీసీఐ నిర్ణయంపై ఐసీసీకి లేఖ రాసిన పాక్ క్రికెట్ బోర్డు

న్యూఢిల్లీ,నవంబర్18,(నిజం చెపుతాం) ఛాంపియన్స్ ట్రోఫీ-2025 పాకిస్థాన్ లోనే జరిగేట్టయితే, టోర్నీలో తాము పాల్గొనబోమని బీసీసీఐ తెగేసి చెప్పిన విషయం తెలిసిందే. అయితే, బీసీసీఐ నిర్ణయంపై ఐసీసీ స్పందన కోసం తాము ఇప్పటికీ ఎదురుచూస్తున్నామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ మొహిసిన్ నక్వీ వెల్లఇంచారు. బీసీసీఐ నిర్ణయంపై ఏం తేల్చారో వివరాలు తెలపాలని కోరుతూ పీసీబీ... ఐసీసీకి లేఖ రాసింది. అంతేకాదు, టోర్నీలో పాల్గొనకపోవడంపై లిఖితపూర్వకంగా తెలియజేయాలని బీసీసీఐని కోరింది. ఈ నేపథ్యంలో, పీసీబీ ఛైర్మన్ నక్వీ స్పందించారు. ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీ నిర్వహణపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో, టోర్నీ జరిగి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. "మాకున్న సందేహాలను నివృత్తి చేయాలని ఐసీసీకి లేఖ రాశాం. ఐసీసీ స్పందన కోసం ఎదురుచూస్తున్నాం. రాజకీయాలకు, క్రీడలకు ముడిపెట్టకూడదన్నది నా ఉద్దేశం. ఆ రెండు వేర్వేరు అంశాలను ఏ దేశం కూడా కలిపే ప్రయత్నం చేయకూడదు. ఛాంపియన్స్ ట్రోఫీ సజావుగానే జరుగుతుందని ఇప్పటికీ నాకు నమ్మకం ఉంది" అని మొహిసిన్ నక్వీ వివరించారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం...

హైదరాబాద్,నవంబర్18,(నిజం చెపుతాం) చలికి గజగజలాడుతున్న తెలంగాణకు భారత వాతావరణ కేంద్రం మరో బ్యాడ్ న్యూస్ ను వినిపించింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈనెల 23వ తేదీన అల్పపీడనం ఏర్పడనున్నట్లు వెల్లడించింది.23వ తేదీ నుంచి మూడు లేదా నాలుగు రోజులకు శ్రీలంకకు ఉత్తర దిశగా పయనిస్తుందని అంచనా వేస్తుంది. అల్పపీడనం ఏర్పడిన తర్వాత పశ్చిమ వాయువ్య దిశగా పయనించి తుఫానుగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ ప్రభావంతో రాయలసీమ, దక్షిణ కోస్తా, ప్రకాశం, నెల్లూరుతోపాటు దక్షిణ తెలంగాణలో భారీ వర్షాలు కురియనున్నట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.గంటకు 10 కిలోమీటర్ల వేగంతో గాలులుతెలంగాణలో వాతావరణం పూర్తిగా మారిపోయింది. చలి తీవ్రత పెరిగింది. సూర్యుడు కనపడటం గగనమే అవుతోంది. హైదరాబాద్ లో ఉష్ణోగ్రతలు నెమ్మదిగా పడిపోతూ వస్తున్నాయి. ప్రస్తుతానికి వర్షాలు కురిసే అవకాశం లేకపోయినప్పటికీ అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిస్తే చలి పెరగనుంది. తెలంగాణలో గంటకు 10 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. అలాగే అరేబియా సముద్రంలో ఏర్పడిన ఆవర్తనం ఈ గాలులను తనవైపు లాగేసుకుంటోంది. అదే క్రమంలో బంగాళాఖాతం నుంచి గాలి వేగం పెరుగుతోంది.హైదరాబాద్ శివారులో 18 శాతం తెలంగాణలో సోమవారం 30 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవనుంది. చల్లటి గాలుల వల్ల ఎండ వేడిమి తెలియదు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 16 నుంచి 18 డిగ్రీల సెల్సియస్ కు పడిపోయాయి. కొన్ని జిల్లాల్లో అయితే ఇప్పటికే 15 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రత నమోదవుతోంది. అలాగే తేమ శాతం 40 కంటే తక్కువగా ఉంటోంది. కుటుంబంలో చిన్నపిల్లలను, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని వాతావరణ కేంద్రం అధికారులు సూచిస్తున్నారు.

## అవంతిపురం వృద్ధాశ్రమంలో అన్నదానం - ఈశాన్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక సేవా



వేములపల్లి నవంబర్ 18:(నిజం న్యూస్)

తాడికొండ రామ్మూర్తి మరియు తాడికొండ పుష్పలత దంపతులు తమ మనవడు ఈశాన్ పుట్టినరోజు సందర్భంగా అవంతిపురం వృద్ధాశ్రమం లో ప్రేమతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గురు సాయి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో వృద్ధులకు అరటి పండ్లు, బన్స్, బ్రెడ్ లాంటి ఆహార పదార్థాలను పంపిణీ చేశారు.తాటికొండ దంపతులు మాట్లాడుతూ, "తమ మనవడి పుట్టినరోజును వృద్ధులతో కలిసి పంచుకోవడం ఎంతో ఆనందకరంగా అనిపిస్తోంది. సమాజానికి మేలు చేసే కార్యక్రమాల ద్వారా మనుషుల మధ్య ప్రేమాభిమానాలు పెరగాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.వృద్ధులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఈశాన్ ఆరోగ్యంగా, మంచి వ్యక్తిగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురుసాయి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ శ్రేయోభిలాషి కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది.

## త్రిపురారం ఆల్ఫా లిటిల్ ఫ్లవర్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌కు విజ్ఞప్తి - ఏఐఎఫ్ డిఎస్ నల్గొండ జిల్లా కమిటీ



మిర్యాలగూడ నవంబర్ 18 (నిజం న్యూస్)

నవంబర్ 18, 2024, న నల్లగొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలో ఉన్న ఆల్ఫా లిటిల్ ఫ్లవర్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంలో ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా అధ్యక్షుడు పోతుగంటి కాశి, ఏఐఎఫ్‌డివై జిల్లా అధ్యక్షుడు వస్కుల కిరణ్ మాట్లాడారు. త్రిపురారం ఆల్ఫా స్కూల్‌లో ఒకటవ తరగతి విద్యార్థిని హోంవర్క్ చేయలేదని టీచర్ కర్రతో కొట్టడం జరిగిందని, దాంతో విద్యార్థిని తీవ్రంగా గాయపడిందని తెలిపారు.తల్లిదండ్రులు యాజమాన్యాన్ని ప్రశ్నించినప్పటికీ, వారిని వెటకారంగా సమాధానాలు ఇచ్చారని, ఇదే పరిస్థితి గతంలో కూడా పునరావృతమైందని చెప్పారు. స్కూల్ యాజమాన్యం పిల్లలపై దౌర్జన్య చర్యలు, గుంజులు తీయడం, స్కూల్ షూ లేకపోతే రూ. 50, యూనిఫాం లేకపోతే రూ. 100, హోంవర్క్ చేయనప్పుడు డబ్బులు వసూలు చేయడం లాంటివి జరుగుతున్నాయని విద్యార్థులు వెల్లడించారని పేర్కొన్నారు.స్థానిక ఎంఈఓ రవినాయక్ స్కూల్‌లో జరుగుతున్న అన్యాయాలను ధృవీకరించారని, అయితే ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించకుండానే స్కూల్ యాజమాన్యం విద్యార్థులను హాస్టల్‌లో ఉంచి డబ్బులు వసూలు చేస్తూ, సరైన వసతులు కల్పించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇమ్మానియేల్, జిల్లా నాయకులు సుజంధర్, ప్రశాంత్, రమేష్, ప్రసాద్, రాజు పాల్గొన్నారు.

## శాంతినగర్ లో ఉద్యోగ విజయాలతో మెరుస్తున్న కర్నాటి కోటయ్య ,27వ వార్డు కౌన్సిలర్ ఉదయభాస్కర్ సన్మానం



మిర్యాలగూడ నవంబర్ 18 (నిజం న్యూస్)

శాంతినగర్ 27వ వార్డుకు చెందిన కర్నాటి కోటయ్య గత ఆరు సంవత్సరాల క్రితం సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం పొంది హైదరాబాద్ మలక్‌పేట లో తన విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాలలో ట్రెజరీ డిపార్ట్మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని సంపాదించి తన ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని 27వ వార్డు కౌన్సిలర్ ఉదయభాస్కర్ కోటయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉదయభాస్కర్ మాట్లాడుతూ, కోటయ్యలాంటి యువత ఉద్యోగ విజయాల ద్వారా తమ వార్డుకు గౌరవాన్ని తెచ్చిపెడుతున్నారని, వారి కృషి ప్రతిభ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమం లో స్థానికులు, శాంతినగర్ యువత పాల్గొని కోటయ్య విజయాన్ని ప్రశంసించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన వార్డు కౌన్సిలర్ ఉదయభాస్కర్ పాత్రపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆలేరు వాసి ప్రదీప్ ను అభినందించిన భారత ప్రధాని నరేంద్ర మోది




ఆలేరు నవంబర్ 18 (నిజం చెపుతాం)

మూడు దేశాల పర్యటనలో భాగంగా నైజీరియా రాజధాని అయిన అంబుజా కు చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన బిరుకూరి ప్రదీప్ ను ఆదివారం నాడు వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.భారత కమ్యూనిటీ ప్రజలతో కలిసి త్రివర్ణ పతాకలు చేత భూని డప్పు వాయిద్యాలతో,బాలికా సాంస్కృతిక నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిరుకూరి ప్రదీప్ ని అభినందించారు.కిలి మంజారో ను అధిరోహించిన ఫోటో పై ప్రధాని నరేంద్ర మోడీ ఆటోగ్రాఫ్ చేశారు.కాగా బిరుకూరి ప్రదీప్ వృత్తి రీత్యా నైజీరియా లో నివసిస్తున్నారు.

## హలో బిసి చలో హైదరాబాద్



ఈనెల 25న బీసీల సమరభేరి సభ

బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ నవంబర్ 18 (నిజం న్యూస్)

దేశవ్యాప్తంగా బీసీ కుల గణన ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న హైదరాబాదులో రవీంద్రభారతిలో బీసీల సమరశంఖ వారం పూరిస్తున్నట్టు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నాయి తప్ప బీసీలకు సముచిత గౌరవం హోదా కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆయన అన్నారు అలాగే తెలంగాణలో త్వరలో జరిగే పంచాయతీ రాజ్ ఎన్నికలలో బీసీలకు 50 శాతం అవకాశాలు కల్పించాలని అలాగే కేంద్ర విద్యా ఉద్యోగ రిజర్వేషన్లను 27% నుండి 56% కి పెంచాలని ఆయన అన్నారు అలాగే బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల చేయాలని అలాగే రాష్ట్రవ్యాప్తంగా బీసీ గురుకులాలు ప్రతి నియోజకవర్గంలో కొత్తగా ఐదు ఏర్పాటు చేయాలని అలాగే హాస్టల్ విద్యార్థుల మేస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుకూలంగా పెంచాలని అనే డిమాండ్లపై బీసీల సమరభేరి శంఖవరం ఉంటుందని ఆయన అన్నారు బీసీ నాయకులందరూ బీసీల సమరశంఖాహారానికి హాజరుకావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో.. ఎర్రబెల్లి గంగాధర్, చిలకల మురళి యాదవ్, మహేశ్వరం నరేష్, సిద్ధం రాజు, బోయిన ఉపేందర్, హరి తదితరులు పాల్గొన్నారు

## బీసీ జేఏసీ కన్వీనర్ గా నియమితులైన నాగేశ్వరరావు యాదవ్ ను సన్మానించి అభినందనలు తెలిపిన బీసీ నేత లింగంగౌడ్



మిర్యాలగూడ నవంబర్ 18 (నిజం న్యూస్)

బీసీ కులాల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ కన్వీనర్ గా నియమితులైన గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ను సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీ కులాలన్నీ ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల అప్పుడు బీసీలకు టికెట్ల కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్నాయని అందుకే మనం ఎన్నికలప్పుడు పార్టీలకతీతంగా ఐక్యమత్యంగా ఉండి మన ఓటు మన బీసీలకే వేసుకొని మన సత్తా చాటాలన్నారు. అప్పుడే ఈ అగ్రవర్ణ పార్టీలు మన బీసీలను చూసి భయపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య భూపతి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన రేగు సిద్ధులు



రాజాపేట,నవంబర్ 18 (నిజంచెపుతాం)

రాజాపేట మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జానీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి వారి కుటుంబ సభ్యులను సోమవారం కాంగ్రెస్ నాయకుడు రేగు సిద్ధులు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగం మధు,గొలనకొండ బిక్షపతి,గుర్రం శ్రవణ్,కాకల్ల భరత్,గుంటి రాజయ్య,చిన్నం శశి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లకు క్రీమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలి



బీసీ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేసిన రాపోలు పరమేశ్

మిర్యాలగూడ, నవంబర్ 18 (నిజం న్యూస్)

బీసీ లకు క్రీమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని లేదా దాని పరిమితిని 8 లక్షల నుండి 30 లక్షల కు పెంచాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ సూచించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో పాల్గొని బీసీ ఉద్యోగుల సమస్యలను చర్చించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాపోలు పరమేశ్ మాట్లాడుతూ, సమగ్ర కుల గణన ద్వారా జనాభా దామాషా ప్రకారం బీసీ లకు విద్యా మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల మాదిరిగా బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ ఉపాధ్యాయులకు పైచదువుల కోసం వేతనం కలిగిన సెలవులు మంజూరు చేయాలని కోరారు.

అదేవిధంగా, సావిత్రి భాయ్ ఫూలే జన్మదినం జనవరి 3 ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు నష్టం కలిగిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లను సమీక్షించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిధి నుండి బీసీ లను మినహాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రణదేవ్, గౌరవ సలహాదారుడు శంకర్ ముదిరాజ్, సోమ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాస్టిన్ కుల హక్కుల పోరాట సమితి నల్లగొండ జిల్లానూతన కమిటి ఏర్పాటు



మిర్యాలగూడ నవంబర్ 18 (నిజం న్యూస్)

మాస్టిన్ కుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాకు సంబంధించిన నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మాస్టిన్ కుల రాష్ట్ర అధ్యక్షులు నాగేల్లి కృష్ణయ్య, రాష్ట్ర కన్వీనర్ నాగేల్లి నరసయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేల్లి పెంటయ్య నేతృత్వంలో జరిగింది.జిల్లా కమిటీ సభ్యుల వివరాలుజిల్లా అధ్యక్షుడిగా నాగేల్లి నాగయ్యఉపాధ్యక్షులుగా నాగేల్లి నగేష్‌కన్వీనర్‌గా దర్శనం గోపిప్రధాన కార్యదర్శిగా నాగేల్లి వెంకన్నముఖ్య సలహాదారిగా నాగేల్లి సోమయ్యమహిళా మండల అధ్యక్షురాలిగా దర్శనం మల్లమ్మకోశాధికారిగా దర్శనం నాగరాజుకార్యవర్గ సభ్యులుగా పొన్నాల నరేష్, ఇటుకల ఎల్లమ్మ నియమితులయ్యారు.

నాయకుల డిమాండ్లు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ:మాస్టిన్ కులానికి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక నిధులను ఏర్పాటు చేయాలని.విద్యా, వైద్య రంగాలలో మా పిల్లలకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని.చట్టసభల్లో మాస్టిన్ కులాన్ని గుర్తించి ఐదు సీట్లు కేటాయించాలని.పోడు భూములపై హక్కులను సమర్థించడానికి పట్టాలు మంజూరు చేయాలని.గురుకుల పాఠశాలలో మా కులానికి చెందిన విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని.

సమితి ముఖ్య ఉద్దేశం..మాస్టిన్ కులానికి అన్ని రంగాల్లో సమానత్వం కల్పించడం, ప్రాతినిధ్యం పొందేలా కృషి చేయడమే లక్ష్యంగా ఉందని నాయకులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మా కులాన్ని అన్ని రంగాల్లో ఆదుకోవాలని, ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## చీకటి మామిడి ఎలుకలగూడెంలో ట్రాన్స్ఫార్మర్ ఓపెనింగ్ చేయడం జరిగింది



మునుగోడు నవంబర్ 18 (నిజం న్యూస్): ఈరోజు ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి నిధులతో చీకటిమామిడి మరియు వెలగలగూడం ప్రజలు ఎన్నో రోజుల నుండి ఇబ్బందులు పడడం జరిగింది ఎన్నో రోజుల కల ఈరోజు నెరవేరింది గ్రామపంచాయతీ మోటార్ల సంబంధించిన కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఓపెన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీకటి మామిడి తాజా మాజీ సర్పంచ్ తాటికొండ సైదులు, వెలుగులగూడెం తాజా మాజీ సర్పంచ్ సురిగి చలపతి, పోలగోని ప్రకాష్, లైన్ మేన్ వేణు, హెల్పర్ అద్దంకి వెంకన్న, తీర్పారి ఆంజనేయులు, తీర్ఫారి వెంకటేశ్వర్లు, ఎంపల సైదులు, పోలగోని లింగస్వామి, పోలగోని సైదులు, తిరుపారి రాజు, పోలగోని రాజు, దాం సైదులు, బక్క ధర్మయ్య, పాల్గొనడం జరిగినది మరియు చీకటి మామిడి వెలగల గూడెం గ్రామ ప్రజల తరపున ప్రియతమ నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు,

## కులాల వారిగా జనాభా లెక్కల సేకరణకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలి : మారం శ్రీనివాస్, కోల జనార్ధన్ గౌడ్



మిర్యాలగూడ నవంబర్ 18 (నిజం న్యూస్)

నవంబర్ 18: బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, టీఎస్ జేఏసీ ఛైర్మన్ కోల జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజ్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో తెలియజేశారు. దేశవ్యాప్తంగా కులాల వారిగా జనాభా లెక్కల సేకరణకు కాంగ్రెస్ పార్టీనే పూర్తి బాధ్యత వహించాలని తెలియజేశారు.రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా కుల గణనపై కులాల వారిగా జనాభా లెక్కలు సేకరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రచురించిన మేనిఫెస్టోలో బీసీ లకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పనకు ప్రతిజ్ఞ వ్యక్తం చేయడం, బీసీలకు విద్య, ఉపాధి, ప్రభుత్వ ఉద్యోగాల్లో సముచిత హక్కులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామన్న వాగ్దానాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ హక్కుల కోసం కట్టుబడి ఉన్నారన్న నమ్మకంతో, బీసీ నాయకత్వం, బీసీ ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం పై ఇంకా మరింత ఒత్తిడి తీసుకురావాలని బీసీ జేఏసీ పత్రికా ద్వారా సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు



మునుగోడు నవంబర్ 18 (నిజం న్యూస్): మునుగోడు మండలం సోలిపురం గ్రామంలో మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాల%శీ%చంద్రమ్మ .రూ.40500 బాలగోని ధనలక్ష్మి రూ 18000. బీరెల్లి గూడెం దాసరి నాగరాజు. రూ11000 చెక్కులను ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో సోమవారం రోజున అందజేసిన మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులులి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నకిరేకంటి యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నకరికంటి బిక్షం,బొల్లం మహేష్, తీగల స్వామి, తదితరులు పాల్గొన్నారు...

## మిర్యాలగూడ లో రేషన్ డీలర్ల నియామకానికి గడువు పొడిగింపు

**-సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్**



మిర్యాలగూడ, నవంబర్ 18:(నిజం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్‌లో ఖాళీగా ఉన్న 30 ప్రభుత్వ చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియామకం కోసం దరఖాస్తుల గడువు తేదీని పొడిగించనున్నట్లు సబ్-కలెక్టర్ కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన జారీ చేశారు.

**తాజా వివరాలు:**

ఈ డీలర్ల నియామకం కోసం నవంబర్ 1, 2024న ప్రకటన విడుదల చేయగా, నవంబర్ 4 నుండి 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రకటించారు. అయితే, సమగ్ర కుటుంబ సర్వే మరియు వరి పంట కోతల పనుల కారణంగా చాలామంది దరఖాస్తుదారులు ఇప్పటివరకు అప్లై చేయలేకపోయారు.

**కొత్త గడువు:**

దీన్ని దృష్టిలో ఉంచుకొని, దరఖాస్తుల గడువును నవంబర్ 25, 2024 సాయంత్రం 5 గంటల వరకు పొడిగించామని, ఇకపై ఎలాంటి గడువు పొడిగింపు ఇవ్వబడదని కలెక్టర్ తెలియజేశారు.

**ప్రజలకు విజ్ఞప్తి:**

సంబంధిత గ్రామ ప్రజలు ఈ అవకాశం ఉపయోగించుకొని, తమ దరఖాస్తులను మండల తహసీల్దార్ కార్యాలయాల ద్వారా లేదా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డుల వద్ద ప్రకటనను పరిశీలించి సమర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

**ప్రతుల పంపిణి:**

ఈ ప్రకటనను సంబంధిత తహసీల్దార్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు, మరియు సబ్ కలెక్టర్ కార్యాలయ నోటీసు బోర్డులలో ప్రచారం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, మిర్యాలగూడ మరియు నాగార్జున సాగర్ శాసనసభ్యులకు కూడా సమాచారాన్ని అందజేశారు.తహసీల్దార్ కార్యాలయాలలో సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయి.మిర్యాలగూడ ప్రజల శ్రేయస్సే మా ప్రథమ లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు.

## అభయాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి 50వేల 116 రూపాయల విరాళం



మిర్యాలగూడ నవంబర్ 18 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం బైపాస్ వైస్ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం కోసం గార్లపాటి వెంకటేశ్వర్లు, ఆశలత దంపతులు ?50,116/- విరాళాన్ని అందించారు.

ఈ సందర్భంగా గుడి కమిటీ అధ్యక్షుడు తిరునగర్ భార్గవ్ మాట్లాడుతూ, “గార్లపాటి దంపతుల త్యాగం స్ఫూర్తిదాయకం. అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో దాతల కుటుంబానికి సర్వత్రా శ్రేయస్సు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సైదిరెడ్డి, టిఎన్‌బి ఫౌండేషన్ సభ్యులు, ఎయిర్టెల్ అశోకు సహా పలువురు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి వస్తున్న విరాళాలు ఆధ్యాత్మికతను, భక్తుల దాతృత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని కౌన్సిలర్ ఉదయ భాస్కర్ పేర్కొన్నారు.

విరాళం అందించిన గార్లపాటి వెంకటేశ్వర్లు దంపతుల సేవా స్ఫూర్తి భక్తులందరికీ ఆదర్శప్రాయమని కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

## మండల అగ్రికల్చర్ కార్యాలయంలో కనీస వసతులు కల్పించాలి

**కల్లూరి మల్లేశం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్**



మోటకొండూరు: నవంబర్ 18(నిజం చెపుతాం)

సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న అగ్రికల్చర్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను పరిశీలించి గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ...వివిధ గ్రామాల నుండి రైతులు రావడం ఇక్కడ కనీసం మంచినీటి వసతి గాని మహిళా రైతులు మహిళా అధికారులకు కానీ వాష్ రూమ్ సదుపాయం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం అన్నారు. తక్షణమే అగ్రికల్చర్ ఆఫీసులో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ గారిని స్థానిక ఎమ్మెల్యే గారిని స్థానిక మండల ప్రభుత్వ అధికారులను కోరుతున్నామని అన్నారు.రైతులకు ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలు రైతు భరోసా తక్షణమే అమలు చేయాలనికొత్త రైతులకు రైతు భరోసా కల్పించాలని పెండింగ్ లో ఉన్న రైతు భీమా డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు,మండల కార్యదర్శికొల్లూరి ఆంజనేయులు,

పట్టణ కార్యదర్శి వడ్డీబోయిన మహేందర్, చెరుకు అనిల్, ల్చీరాల ఉపేందర్,బందెల పోచయ్య, వంగపల్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు జనాభా ప్రతిపాదన ప్రకారం చట్టసభలలో స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించాలని బీసీ కమిషన్ కోరిన పోత్నక్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 18(నిజం చెపుతాం)

ఉమ్మడి నల్లగొండ సూర్యాపేట యాదాద్రి భువనగిరి జిల్లాల తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులను పరిశోదించడానికి బహిరంగ విచారణ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి ప్రధానకార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కమిషన్ ముందు మాట్లాడుతూ బీసీ కులాలను జనాభా ప్రతిపాదకంగా రిజర్వేషన్లు ఉండాలని బహుజనులు కులాల వారిగా జనాభా ప్రతిపాదకంగా చట్టసభలలో స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలని 1978లో %ూ% కుల జాబితాలో ఉన్న వంజరి కులస్తులను మళ్లీ ఎస్టి కుల జాబితాలోకి మార్చాలని కోరడం జరిగింది బిసి (డి) లో ఉన్న వంజరి కులాన్ని ఎంబిసి లో గుర్తించాలని కోరారు పార్లమెంట్ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారు కోరినట్లుగా దేశ వ్యాప్తంగా కుల గణనను చేపట్టాలని చట్టసభలలో బహుజనులకు జనాభా ప్రతిపాదకంగా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనను బహుజనులు సంపన్న వర్గాల ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరడం జరిగిందిలిఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ చౌటుప్పల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన ఏవో అనిల్ కుమార్



పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 18 నిజం చెపుతాం:

మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు తగు సూచనలు, సలహాలు అందచేస్తు వడ్లు కోత పూర్తికాగానే ధాన్యమును అరబెట్టుకొని మట్టి పెల్లలు, గడ్డి, చెత్తచెదారం లేఖండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం చలి వాతావరణం పాౖరంభమయినందున వడ్లను ప్రతిరోజూ తూర్పార పట్టి శుభ్రం చేస్తే త్వరగా 17% తేమ రావడానికి ఆస్కారం కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణి, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


## వరి ధాన్యం కొనుగోలు పై కనీస మద్దతు ధర గురించి రైతులకు అవగాహన



పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 18 నిజం చెబుతాం:

వరి ధాన్యం కొనుగోలు పై కనీసం మద్దతు ధర గురించి రైతులకు అవగాహన కల్పించిన కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న మల్లా రెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థినిలు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 18న శనివారం దుపహాడ్ గ్రామంలో గ్రామ పంచాయితీ దగ్గర వరి కనీస మద్దతు ధర పై రైతులకు విద్యార్థినిలు అవగాహన కల్పించారు. గ్రేడ్ ఎ రకము (క్వింటాల్ కు?2320)మరియు సాధారణ రకము(క్వింటల్ కు?2300) గురించి వివరంగా చెప్పడం జరిగింది. నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు.తేమ శాతం 17% ఉండాలని చెప్పారు. అదేవిధంగా రైతులు ప్రతి సీజన్ కి వరి ధాన్యాన్ని కొనుక్కొని నారు పోయవలసిన అవసరం లేదని మనం పండించిన వరి ధాన్యం నాణ్యంగా ఉండి, చీడపీడలు ఆశించకుండా జాగ్రత్తపడి అదే వరి విత్తనాన్ని మరొక సీజన్ కి వాడుకోవచ్చు అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సైదులు, కోట బొౖరమ్మ,లచమ్మ,దుర్గమ్మ,శ్రీనివాస్,నవీన్, విద్యార్థినిలు సి.హెచ్ ఐశ్వర్య, కె.అక్షయ, యం.అక్షిత, వి.అమూల్య, ఎల్. భావణ, కె.భవాని, కె. భవ్య, పి. దీక్షిత, కె.దీప్తి ప్రియ పాల్గొన్నారు.

## శివాలయంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు



సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు.

నేరేడుచర్లనవంబర్ 18 ( నిజం చెపుతాం న్యూస్):

కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా మండల, పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. స్థానిక అన్నపూర్ణ విశ్వేశర ఆలయంలో పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వేతమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. మండలంలోని సోమప్ప ఆఏదవాలయంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస -శాస్త్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహిళలు వేకువ జామునే తలంటుస్నాన మాచారించి ఆలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, పర్యవేక్షించారు.

## 29న సిపిఎం జిల్లా బహిరంగ సభను జయప్రదం చేయండి



పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 18 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా 3వ మహాసభల సందర్భంగా నవంబర్ 29న గాంధీ పార్కులో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం అనాజిపురం గ్రామంలో కరపత్ర ఆవిష్కరించి సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి ఆయన గ్రామ శాఖ సమావేశం సమావేశంలో మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ నవంబర్ 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు అనాజిపురం గ్రామం నుండి వందలాది మందిని సమీకరణ చేస్తున్నట్లు చెప్పారు. 12 సంవత్సరాల తరువాత సూర్యాపేట పట్టణంలో సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. నవంబర్ 29న గాంధీ పార్క్ లో జరిగే బహిరంగ సభకు సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్, బీవీ రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శితమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర పాల్గొననున్నారు

## వాసవి క్లబ్ గవర్నర్ విజయలక్ష్మీ ప్రమాణ స్వీకారం



నేరేడుచర్ల నవంబర్ 18( నిజం చెపుతాం న్యూస్):

వాసవి క్లబ్ 2025 సంవత్సరానికి వి 104 ఏ జిల్లాకు గవర్నర్గా ఎంపికైన నేరేడుచర్లకు చెందిన రాచకొండ విజయలక్ష్మీ ఆదివారం ప్రమాణ స్వీకరాం చేశారు. సూర్యాపేటలో జరిగిన డిస్కాన్ కార్యక్రమంలో ప్రస్తుత గవర్నర్ రాచర్ల కమలాకర్ ఆమెతో ప్రమాణ స్వీకరాం చేయించారు. విజయలక్ష్మీ గతంలో వనితా క్లబ్ అధ్యక్షురాలిగా, వాసవి క్లబ్ జోన్ చైర్మన్, రీజియన్ చైర్మన్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్, డిస్ట్రిక్ క్యాబినెట్ కోశాధికారిగా, ఆవర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షురాలుగా, కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం వాసవి క్లబ్ వైస్ గవర్నర్గా కొనసాగుతున్నారు. ఈమె సేవలను గుర్తించి గత నెలలో మట్టపల్లిలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సూర్యాపేటలో జరిగిన డిస్కాన్ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల, వాసవి, వనితా క్లబ్బు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ. ఐఈసి అధికారులు సింగిరి కొండ రవిందర్, కోటగిరి రామకృష్ణ, ఎల్వి కుమార్, వంగవీటి గురుమూర్తి, గజ్జల రామకృష్ణ. యమ దయాకర్, గజ్జల రామకృష్ణ, మిట్టపల్లి రామన్న. తోట శ్యామ్, గుండ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

## వాహన వినియోగదారులకు శుభవార్త

**ఇవి వాహనాలతో తగ్గనున్న భారం**

**ఎలక్ట్రిక్ వాహనాలతో పెరగనున్న మైలేజీ**



హైదరాబాద్,నవంబర్18(నిజం చెపుతాం న్యూస్):

తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మకనిర్ణయం తీసుకుంది. ఇవి వాహనాలను ప్రోత్సహించడం ..తద్వారా కాలుష్యానికి కళ్లెం వేయడం వంటి బృహత్తర నిర్ణయం ప్రకటించింది. దీంతో వాహన కొనుగోలుదారుకలు కూడా భారీ ఊరట దక్కనుంది. అలాగే కాలుష్యం కూడా తగ్గనుంది. ఢిల్లీలోఅనుసరిస్తున్న ఈ విధానంతో మనకు మేలు జరుగనుంది. ఎలక్ట్రిక్ వెహికిల్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ పాలసీ 2020-2030 పేరుతో కాలుష్య నియంత్రణ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ప్రమాదాల నివారణ, కాలుష్య నియంత్రణకు ఈ విధానం తెచ్చింది. జీవో నెంబర్ 41 ద్వారా తీసుకొచ్చే ఈ విధానం 2026 వరకు అమల్లో ఉంటుంది. తెలంగాణను కాలుష్యరహితంగా మార్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. విద్యుత్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడానికి భారీగా రాయితీలు ఇస్తోంది.

తెలంగాణలో విద్యుత్‌తో నడిచే టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్పోర్ట్, బస్సులకు వంద శాతం పన్ను రాయితీ ఇవ్వనున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రద్దుచేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం కూడా విద్యుత్ వాహనాలను రోడ్లపైకి భారీగా తీసుకురానుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో దాదాపు 3 వేలకుపైగా ఈవీలను ప్రవేశపెట్టనుంది.

ఎలక్ట్రిక్ వెహికల్స్ ద్వారా కాలుష్యం తగ్గడమే కాకుండా వినియోగదారుల డబ్బులు కూడా ఆదా ఆవుతాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. కొత్తగా తీసుకొచ్చిన ఈ ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 31 డిసెంబర్ 2026 వరకు అమలులో ఉంటుంది. రాష్ట్రంలో 15 సంవత్సరాల దాటిన వాహనాలు స్క్రాప్ చేయాలని చెప్పామని అందుకు తగ్గట్టుగానే జిల్లాల్లో ఆటోమాటిక్ టెస్టింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాలం చెల్లిన వాహనాలతో కాలుష్య మాత్రమే కాకుండా ప్రమాదాలు పెరిగి పోతున్నాయి. ఇలాంటివి తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 12 లక్షలు ఉన్నట్టు గుర్తించారు. ఇందులో 75 శాతం టూ వీలర్స్ ఉన్నాయని తెలిపారు. వాటిని కచ్చితంగా స్క్రీప్ చేయాల్సిందేనన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీతో అనేక ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. గతంలో ఉన్న నియంత్రణలు ఎత్తేయడంతో ప్రజలు కూడా ఈవీలను కొనేందుకు ముందుకు వస్తారని భావిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజులు, రోడ్డు టాక్స్, రెట్రో ఫిట్మెంట్ ఇన్సెంటివ్‌లు కూడా ఇవ్వబోతోంది. టూ వీలర్లు నుంచి 4 వీలర్లు, కమర్శియల్ వెహికల్స్, టాక్సీలు, టూరిస్టు క్యాబ్‌లు, సొంత కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, బస్సులు వంటి దాదాపు పది రకాల వాహనాలకు 100శాతం రోడ్ టాక్స్, రిజిస్ట్రేన్ ఫీజు, లైఫ్ ట్యాక్స్ పూర్తిగా మినహాయింపు ఇస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం రూ. 469కోట్ల వరకు వినియోగదారులకు పన్ను మినహాయింపులు లభించింది. ఇందులో అందులో రూ.300 కోట్లు ఈవీలదే. దీన్ని మరింతగా ప్రోత్సహించేందుకు పది రకాల వాహనాలకు పన్ను రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో పెరిగిన ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు అనుగుణంగానే ఛార్జింగ్ పాయింట్స్ కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. వాహన సారథిలో తెలంగాణ చేరుతుందన్నారు. వాహనదారులు పొల్యూషన్ టెస్ట్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్న ఆయన... లైసెన్స్ రోడ్ సేఫ్టీపై ఇచ్చే ముందే అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.

# జనాభా పెరుగుదలతో వనరుల కొరత

నవంబర్ 18( నిజం చెపుతాం న్యూస్):

జనాభా పెరుగుదల వనరులకు ముప్పుగా పరిణమించనుంది. ఆరత్లాంటి దేశాలు ఇప్పటికే జనాభాతో

సమస్యలు ఎదర్కొంటోంది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం చాలా పాతది. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. జనాభా నియంత్రణ అన్నది అన్ని వర్గాలకు,కులాలకు సమానంగా ఉండాలి. దీనిలో నియంత్రణఅన్నది ఉండరాదు. దీనికితోడుయువత జనాభాతగ్గుతోందన్న ఆందోళన కూడా ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రాష్ట్రాలు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావుండరాదు. అలాగే మతాల ఆధారంగా జనాభాపై ఆంక్షలుఉండరాదు. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగగా మారింది. నిరుద్యోగం పెరిగుతోంది. వనరులు రోజురోజుకూ హరించుకుపోతున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమించింది. దాదాపు 140 కోట్లు అంటున్నా ...145 కోట్లు ఉండవచ్చని అంచనా.రానున్న జనాభా లెక్కల సేకరణలో ఇది మరింత స్పష్టత రానుంది. జనాభా పెరుగుదలపై ఐక్యరాజ్యసమితి లెక్కలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోంది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారందరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్ల లో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే పేర్కొంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జన విస్ఫోటనం విపరీతంగా ఉంది. దీనిని అభివృద్ధిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభాను పెంచుకుంటూ పోతే వారికి తినడా నికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి

జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది. ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టం వాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌభాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల దేశంలో ఏకీకృత జనాభా విధానం రావాలి. జనాభా నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టుకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠిన చర్యలకు ఉపక్రమించాలి. అలాగే ఇందుకు చట్టం చేసి ముందుకు సాగితేనే దేశం పురోగమించగలదు. యువతను ఇందుకు అనుగుణంగా చైతన్యం చేయాలి.

# డీఎస్సీ నిరుద్యోగులకు మరింత ఎదురుచూపు

**వర్గీకరణ తీర్పు అమలు చేసే పనిలో ప్రభుత్వం**

**వర్గీకరణ తేలాకే నోటిఫికేషన్ ఇచ్చే ఛాన్స్**




విజయవాడ,నవంబర్18( నిజం చెపుతాం న్యూస్):

ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు మరింత ఎదురుచూపు తప్పేలా లేదు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉండడంతో తో డీఎస్సీ ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నోటిఫికేషన్ నుంచే వర్గీకరణ తీర్పు అమలు చేయాలని వచ్చిన విజ్ఞప్తితో దీనిపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా నోటిఫికేషన్ వేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయాలని చూస్తోంది. అందుకే ఆలస్యమవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదవీ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ ౸ ÷ల్‌పై సంతకం చేశారు. అయితే ముందుగా టెట్ నిర్వహించాలని చాలా మంది అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం చేసి ముందుగా టెట్ నిర్వహించారు. ఈ మధ్య ఆ పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేశారు. ఇప్పుడు నోటిఫికేషన్ వేసే సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్న డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. లేకుంటే వచ్చే డీఎస్సీ నాటికి తామంతా నష్టపోతామంటూ చాలామంది ఎస్సీ నాయకులు ప్రభుత్వం

దృష్టికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఓ ప్రత్యేక కమిషన్‌ను వేసింది. సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా స్టడీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను నియమించింది. రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఆ నివేదిక వచ్చిన తర్వాతే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి డీఎస్సీ నియామకాలు పూర్తి చేసి కొత్త ఉపాధ్యాయులతో స్కూల్స్ ప్రారంభిం చాలని ప్రభుత్వం భావిస్తోంది. కాస్త ఆలస్యమైనా సరే అనుకున్నట్టుగానే పక్రియ పూర్తి అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ ఇవ్వాలని నిర్ణయించింది. విలైతే సభలో ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఈ మధ్య కాలంలో పదే పదే డీఎస్సీ అంశాన్ని ప్రతిపక్షాలు ప్రస్తావిస్తున్నాయి. వీలు చిక్కినప్పుడల్లా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. అయితే తాము ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ వస్తుందని మంత్రి లోకేష్ పదే పదే చెబుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని అంటున్నారు. ముందు నుంచి అదే చెబుతున్నామని దానికి కట్టుబడి ఉన్నామని వివరిస్తున్నారు. అయితే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. పెన్షన్ ఇవ్వడం అన్నది హక్కు అన్నారు. దీనిని ఇప్పుడు ఏవేవో కారణాలు చూపి ఆపడం సరికాదన్నారు. గత జగన్ ప్రభుత్వం చెబుతున్న జిపిఎస్‌ను అంగీకరించ బోమని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క డిఎస్‌సి కూడా ఇవ్వలేదని, ఇప్పుడు ఖాళీలను గుర్తించి అన్నీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబిస్తోన్న ఏకపక్ష ధోరణిని విడనాడాలన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, పోలీసులు, డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు 60 నుండి 62 సంవత్సరాల కాల పరిమితి పెంపును ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, గురుకుల ఉపాధ్యాయులు, గ్రంథాలయ శాఖ ఉద్యోగులు, యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగులకూ వర్తింపజేయాలని కోరారు.

## లోక కళ్యాణం కోసం రుషుల కృషి !

తిరుమల,నవంబర్18నిజం చెపుతాం న్యూస్):

పూర్వకాలంలో మహర్షులు నిరంతరం హోమాలను నిర్వహించు కునేవారు. హోమాలు,జపతపాలువారిజీవనంలో నిత్యకృత్యాలు. ఇవన్నీ కూడా లోక కళ్యాణం కోసమే.

మహర్షులు ఈ హోమాలను తమ కోరికలను తీర్చుకోవడం కోసం కాకుండా, ప్రజల క్షేమం గురించి ఉద్దేశించి చేసినవే! అంటే లోక కళ్యాణం కోసం అన్నమాట!హోమాలు చాలావరకు మనలో వున్న లోపాలను సవరించడానికి, దోషాలనుండి తప్పించుకోవడానికి చేస్తారు. ఏ ఒక్క గ్రహానికి సంబంధించిన శక్తి భూమిమీద తక్కువగా వున్నా.. అసమతుల్యతలు ఏర్పడుతాయి. అందుకే ఆయా గ్రహానికి సంబంధించిన మూలికలు, ధన్యాలు, ఇతర వస్తువులతో హోమాలు చేస్తారు. హోమాలు చేయడానికి ముఖ్య ఉద్దేశం గ్రహాలను సవరించడానికే. ఈ హోమానికి సంబంధించి జ్యోతిషవేత్తలు మానవాళికి కొన్ని సూచనలు అందిస్తున్నారు. అవేమిటంటే.. ఎవరైనా ఒక వ్యక్తిపై నవగ్రహాలలో ఏదో ఒక గ్రహ ప్రభావం తక్కువగా వుంటే.. దానికి సంబంధించిన విషయాలలోను, రంగాలలోను, కార్యకలాపాలలోను వ్యతిరేక ఫలితాలు వస్తాయి. అటువంటి సమయాలలో వారి ఇళ్లలో ఈ హోమాలను నిర్వహించుకునే చక్కటి ఫలితాలు

అందుతాయి. ఈ హోమాలలో ఒక్కొక్క గ్రహానికి సంబంధించి రకరకాల మూలికలను ఉపయోగిస్తారు. శనిగ్రహం కోసం శమీ వృక్ష సమిధును, రాహువు కోసం గరిక, సూర్యానుగ్రమం కోసం అర్క సమిధి, కేతు గ్రహ ఉపశాంతి దర్భను ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ప్రకారం మనం గ్రహిస్తే.. అర్క సమిధి, కుష్టు వ్యాధిని నయం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అలాగే చందగ్రహ శాంతి కోసం ఉపయోగించే మోదుగ కూడా వైద్యపరంగా జీర్ణవ్యవస్థను అద్భుతంగా పునరుజ్జీవింప చేసే శక్తి కలిగి వుంటుంది. గురుగ్రహోపశాంతికి రావి చెట్టును ఉపయోగిస్తారు. ఇది వివిధ కఫ దోషాలను రూపుమాపడంతో విశిష్టమైందని ఆయుర్వేదంలో పేర్కొనబడి వుంది. ఈ విధంగా హోమం చేయడం వల్ల ప్రత్యక్షంగా మన ఆరోగ్యానికి, పరోక్షంగా నవగ్రహాలపై ప్రభావం చూపుతుంది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## 20న సిపిఐ ఎం భద్రాచలం పట్టణ మహాసభ



**- హాజరుకానున్న రాష్ట్ర జిల్లా నాయకత్వం**
**- గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి.**

భద్రాచలం నవంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతకమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఐ ఎం భద్రాచలం పట్టణ ఎనిమిదోవ మహాసభ ఈనెల 20న పట్టణంలోని గుప్త కన్వెన్షన్ లో జరుగుతుందని పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తెలిపారు.సోమవారం స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాగణంలో జరగనున్న ఈ మహాసభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మిడియం బాబురావు జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ తో పాటు సీనియర్ నాయకులు యలమంచిలి రవికుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగని బ్రహ్మాచారి లు హాజరవుతున్నారని అన్నారు.గడిచిన మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాల తోపాటు ఆటుపోటులపై చర్చించి భవిష్యత్తు లో చేయవలసిన పోరాటాలను ఈ మహాసభలలో కర్తవ్యాలుగా తీసుకుంటామని అన్నారు.300 మంది ప్రతిదులు హాజరుకానున్న ఈ మహాసభ ఉదయం తొమ్మిది గంటలకు అమరవీరుల స్థూపం వద్ద జండా ఆవిష్కరణ నిర్వహించుకుని పట్టణంలో ప్రదర్శనగా మహాసభ ప్రాంగణానికి చేరుకొని అమరవీరులకు నివాళులర్పించి మహాసభను ప్రారంభిస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- రైతు పంట రుణాల మాఫీ పూర్తి స్థాయిలో జరగలేదు రెండు లక్షల రూపాయల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి**
**- మూసీనది ప్రక్షాళన,హైడ్రా పేరుతో పేద ప్రజల ఇండ్లను కూల్చటం సరికాదు**
**- తిరుమలయపాలెం పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర నేత ఆవునూరి మధు**

తిరుమలాయపాలెం నవంబర్ 18 నిజం చెబుతాం న్యూస్,, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశం లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు రైతాంగానికి యావత్ ప్రజానీకానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నీటి మీద బుడగలాగనే మారిపోయాయి తప్ప ఆచరణలో అవి ఒకటి కూడా అమలయ్యే పరిస్థితి కనపడుతలేదు అని రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎంతో ఆశాజనకంగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతుల పాలిట శాపంగా మారిందని ఇంతవరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని సగం కంటే ఎక్కువ మందిని రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని 31 వేల కోట్లు ప్రకటిస్తామని కేవలం 18 వేల కోట్లకే పరిమితమై రుణమాఫీ చేసిందని వారు అన్నారు. రైతాంగాన్ని పంటకు పెట్టుబడి కోసం రైతు బీమా రైతులకు భరోసాగా ఎకరానికి 7500 వేస్తామని చెప్పి ఇంతవరకు వేయలేదని, అంతేకాకుండా ప్రతి వరి గింజా ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొంటాది అని దానికి మద్దతు ధర ప్రకటిస్తామని చెప్పి అనేక వాగ్దానాలు చేసి రైతులకు కింటాకు 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ధాన్యాన్ని కొనుగోలులో చేసే విషయంలో ప్రభుత్వం చొరవ చూపకుండా నత్తనడకన సాగుతుందని వారు అన్నారు. ఒకపక్క పత్తి రైతులు మరోపక్క రెండు లక్షల రుణమాఫీ బాధితులు మరోపక్క మూసీ నది పరివాహక ప్రాంతాన్ని ప్రక్షాళన చేస్తున్నామని చెప్పి రేవంత్ రెడ్డి గారు పదేపదే మాట్లాడుతున్నారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో ఎక్కువ మంది ప్రజలు పేదవారే ఉన్నారని వారికి ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా హైడ్రా పేరుతో పవనాలను కూల్చివేయటాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందనీ పెట్టుబడిదారులు గాని, భూస్వాములు గాని, లేదు కార్పొరేట్ శక్తులు గాని ఆ మూసి నది పరివాహక ప్రాంతాలలో ఎవరు లేరు అని పేద ప్రజలను అనేక రకాలుగా వారి గృహాలను కూల్చివేయటం సరికాదని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ అఖిలభారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వై ప్రకాష్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేస్తుందని గత ప్రభుత్వాలు సర్వేలు చేసి ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని ఆ సర్వే వలన ప్రజలకు ఎలాంటి



ఉపయోగాలు లేవని అనవసరమైన సర్వేలు చేసి ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని వారు అన్నారు ప్రజల పట్ల రైతాంగం పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే గత పాలకులు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి ప్రజల మహిళా సంఘం (పిఓడబ్ల్యు)జిల్లా కార్యదర్శి జానకి జిల్లా నాయకులు సుభాహన్ పోలే పొంగు నాగయ్య,బ్రహ్మాచారి, శ్రీనివాసరెడ్డి,లక్ష్మణ్, పట్టాభి, తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య వనభోజన నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం

**- వన్న భోజన మహోత్సవకమిటీ సేవలు అదుర్స్**

ఇల్లందు నవంబరు 18( నిజం న్యూస్) ఆర్యవైశ్య వనభోజన మహోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఇల్లందు మండల పట్టణ ఆర్యవైశ్య మహాసభ సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్యవైశ్య వనభోజనం మహోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది ఈ కార్యక్రమానికి ప్రత్యేక కమిటీ ని వారిలో అధ్యక్షుడుగా కండె రమేష్ శ్రీ హరి హర క్షేత్ర దేవాలయ కమిటీ డైరెక్టర్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సుబ్బారావు ప్రముఖ అడ్వకేట్ కోశాధికారి ఎలుగూరి మధు సీనియర్ ఆర్యవైశ్య సంఘ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్ ల సంయుక్త నిర్వహణలో రొంపేడు దగ్గరలోని సైదులు మామిడి తోట నందు ఆదివారం రాత్రి వరకు వనభోజన మహోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించబడ్డాయి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇల్లందు మండల పట్టణ గుండాల ప్రాంతాల నుండి ఆర్యవైశ్యులు వేలాదిగా స్థానికంగా ఉన్న ఆర్యవైశ్యుల బంధు వర్గం కూడా పాల్గొన ఎలాంటి ఇబ్బందులు లేకుండా వన భోజనం మహోత్సవ కార్యక్రమానికి ఏర్పాటుచేసిన కమిటీ అధ్యక్షలు ప్రధాన కార్యదర్శి, కోశాధికారి గత వారం రోజులుగా పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఏ ఒక్కరికి కూడా ఇబ్బంది కాకుండా అన్ని ఏర్పాట్లు దగ్గర ఉండి చూసుకున్నారు మొదటి బంతిలో వడ్డించిన ప్రతి ఆహార పదార్థం చివరి బంతి వరకు ఎలాంటి లోటు లేకుండా ఆర్యవైశు ్యలు అందించడంలో కృషి చేశారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య కుటుంబాలన్నీ సపరివార సకుటుంబ సమేతంగా వనభోజన మహోత్సవం లో పాల్గొన్నారు ఈ వనభోజనాలలో సుమారు దగ్గర దగ్గర 1000 మంది ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొని ఉదయం నుండి సాయంత్రం వరకు సత్యనారాయణ వ్రతం వన్ మినిట్ గేమ్స్,





సినీతంబోలా మిమిక్రీ మ్యాజిక్ షో మరియు డాన్సులు లాంటి వివిధ రకాలైన వినోద కార్యక్రమాల మధ్య కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రుల నడుమ వారి సమయాన్ని ఎంతో సంతోషంగా గడిపారు నిత్యం వ్యాపారం పై దృష్టి సారించేవారు ఆదివారం ఉల్లాసంగా గడిపారు గత 15 రోజుల నుండి ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో కండె రమేష్ అధ్యక్షులుగా తాటిపల్లి సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా మరియు యెలుగూరి మధుబాబు కోశాధికారిగా ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని ఆర్యవైశ్య కుటుంబాల అందరి సహకారం తీసుకొని ఈ వనభోజనాన్ని ఏర్పాటు చేశారు మరి ఈ వనభోజనాలు విజయవంతమైన సందర్భంగా నిర్వహణ కమిటీ వారు సహకరించిన ఆర్యవైశ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్ లు నిర్వహించే ప్రతి కార్యక్రమానికి ఇదే విధంగా తమ సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు వన భోజనాలు విజయవంతం చేసినందుకు వనభోజన నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి మరియు కోశాధికారులకు ఇల్లందు మండల మరియు పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు అర్వపల్లి రాధాకృష్ణ మరియు వాసవి క్లబ్ అధ్యక్షులు పుల్లూరు సతీష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమం నిర్వహించిన ఈ కమిటీ అత్యంత చురుకుగా పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కండే రమేష్ తాటిపల్లి సుబ్బారావు ఏలూగూరు మధు ముందుండి కార్యక్రమాలు విజయవంతం చేస్తారని చెప్పడం అందరికీ తెలిసిన విషయమే రాబోయే కాలంలో కూడా ఏ కార్యక్రమం నిర్వహించిన ఇదే కమిటీ కమిటీ ముందుండి చేయాలని పట్టణ మండల ఆర్యవైశ్యులు కోరుతున్నారు

## పోడు పట్టాలు వచ్చిన భూములకు వ్యవసాయబోర్లు త్రి ఫేస్ కరెంటు లైన్ పర్మిషన్ ఇవ్వాలి

**- ఐటీడీఏ పిఓ కి వినతిపత్రం**
**- టిఏజిఎస్ .జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్**



భద్రాచలం నవంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కి చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామం సంబంధించిన 180 కుటుంబాలు సుమారు 500 ఎకరాల సాగులో ఉన్నాయని ఆదివాసీ పోడు రైతులు మాకు పట్టాలు అయితే వచ్చాయి గాని సరైన పంటలు వేసుకోవడానికి సాగు నీరు అందించడానికి అవకాశం లేదని ఆ భూములకు వ్యవసాయ బోర్లు మరియు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని. ఐటీడీఏ పీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని. ఆకాశం మీద ఆధారపడి పత్తి. మిర్చి వేస్తున్నాం అని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ డిమాండ్ చేశారు, అదేవిధంగా త్రీఫేస్ కరెంట్ సౌకర్యం. వ్యవసాయ బోర్లు పర్మిషన్ మీ గ్రామపంచాయతీలో గ్రామసభ జరిపి మీ సమస్యను పరిష్కారం చేస్తానని ఐటీడీఏ పీవో రాహుల్ హామీ ఇచ్చారు, అదేవిధంగా కారం మాట్లాడుతూ చర్ల మండలం విజయ్ కాలనీ సంబంధించిన ఆదివాసి రైతులు రెవెన్యూ పట్టాలు 23 మందికి ఉన్నాయి కానీ సొంతంగా వ్యవసాయ బోర్లు మరియు త్రీఫేస్ విద్యుత్ లైన్ కు డిడి కట్టి ఎంత స్తోమత లేని కారణంగా తమరి మాకు మా భూములకు పంట బోర్లు త్రి ఫేస్ కరెంటు పిచ్చి మమ్మల్ని ఆదుకోగలరని ఆ ఆదివాసి మహిళా రైతులు పివో కోరారు, సానుకూలంగా స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు టీఏజీఎస్ భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, చర్ల మండలం ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క, ఆదివాసి రైతులు శ్యామల కాంతయ్య, పర్శిక రామ్ కిరణ్, గట్టుపల్లి సురేష్, సోడి నాగమణి ,సోయం రవి, కారం మహేష్, తెల్లం నాగేశ్వరావు, తుర్రం సమ్మక్క ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## సఖిజాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో 1200 నిరుపేద కుటుంబాలకు చేయూత పోస్టర్ ఆవిష్కరణ

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

భద్రాచలం నవంబర్ 18 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఖమ్మం సఖి జాతీయ మహిళా మండలి సెంట్రల్ ఆఫీసులో 1200 కుటుంబాలకు సేవ చేసిన పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించడం జరిగింది సఖి జాతీయ మహిళా మండలి పదివేల పోస్టర్లను ప్రింటింగ్ చేయడం జరిగింది.సంఘ కార్యాలయంలో వాటిని ఆవిష్కరించడం జరిగింది ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే దృక్పదముతో సఖీ జాతీయ మహిళా మండలి ముందుకు పోతున్నదిసఖి జాతీయ మహిళా మండలి దారిద్ర రేఖకు దిగువున ఉన్న వారిని, వికలాంగులను, వితంతువులను, వృద్ధులను, అనాధ బాల,బాలికలను ఆదుకోవడం జరుగుతుందని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ సూచించారు నవంబర్ 25వ తారీఖున ఖమ్మం చెరుకూరి తోటలో వనభోజనాలను ఏర్పాటు చేసినం. 28వ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన. 9వ తారీఖున విశాఖపట్నంలో వనభోజనాలను ఏర్పాటు చేసినం. హైదరాబాదులో వనభోజనాలు కూడా పూర్తి చేసినం సఖీ జాతీయ మహిళా మండలి మహిళల యొక్క సంస్కృతి, ఆచారాలను పాటిస్తూ ముందుకు పోతున్నది. ఏ పండగలు వచ్చినా, ఏ ఆచార సాంప్రదాయాలు వచ్చిన సఖీ జాతీయ మహిళా మండలి పాటిస్తూ ముందుకు పోతున్నది 1200 కుటుంబాల నుండి, 12 వేల కుటుంబాలకు, 12 లక్షల కుటుంబాలకు, 12 కోట్ల కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేరుకోవాలని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ సూచించారు ఈ కార్యక్రమంలో అనిక గౌరీ, రాయల సంధ్య, దిరిశాల ఉమా,రణబోతుల ఉమా,వినగాల పద్మావతి, మహేశ్వర పు మాధవి, సిహెచ్ నాగమణి, బాసు పంగు రమాదేవి, సిరిపాల నాగమణి, సుబ్బకోటి రేణుక, ఖమ్మంపాటి కమల, జీత్ లక్ష్మి, జీత్ సంగీత, కాకుమాను శ్రీలక్ష్మి, ఊటుకూరు సింధు, కేశవపట్నం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ పాండవ ఉత్సవ వేడుకలలో పాల్గొన్న ఇంగువ రమేష్



భద్రాచలం నవంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం మోతే గ్రామంలో శ్రీ కృష్ణ పాండవ ఉత్సవాలు ఘనంగానిర్వహించారు 16న గుంట 17 నంది ఊరేగింపు 18న గొంతెనమ్మ నిమజ్జనం 18న అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బూర్గంపహాడ్ మండల నాయకులు ఇంగువ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమానికి తన ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీద ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రహీమ్ ఖాన్, కృష్ణ, మోతీరు ,గ్రామంలోని పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యడమకంటి,వారినిపరామర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం నవంబర్ 18 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎ ా రీ ట సీనియర్నాయకులు,ఆత్మీయులు,మాజీ ప్రజాప్రతినిధులు, యడమకంటి రోసిరెడ్డి,గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా, సోమవారం సారపాకలోని వారి స్వగృహానికి చేరుకొని ఆత్మీయంగా పరామర్శించి,వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న భద్రాచలం నియోజకవర్గ,శాసనసభ్యులు,భద్రాద్రి ప్రజాసేవకులుతెల్లం వెంకటరావు,ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల నాయకులు దొడ్డిపట్ల కోటేశ్వరరావు,సిసి కళ్యాణ్,ఇతర నాయకులు, కార్యకర్తలు, రోసిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టాల అంజమ్మ కరెంటు సమస్య పరిష్కరించిన రజక వృత్తిదారుల సంఘం



**- భద్రాచలం ఎన్ పి డి సి ఎల్, ఏ.ఈ అభినందలు తెలిపిన రజక వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ.**

భద్రాచలం నవంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్య ఆదేశాల మేరకు భద్రాచలం కమిటీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ మరియు కమిటీ సభ్యులు భద్రాచల విద్యుత్ కార్యాలయం కి వెళ్లి దరఖాస్తు ఇచ్చిన వెంటనే స్పందించిన భద్రాచలం ఎన్ పి డి సి ఎల్ , ఏ. ఈ. ఆరు నెలల నుంచి ఇబ్బందులు పడుతున్న గొట్టాల అంజమ్మ, కొత్త కమిటీ ఆధ్వర్యంలో వెంటనే తన సమస్యని పరిష్కరించారు. రజక వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ, భద్రాచలం వారు మాట్లాడుతూ భద్రాచలం ఎన్ పి డి సి ఎల్ , ఏ. ఈ. దరఖాస్తు ఇచ్చిన వెంటనే సమస్యను పరిష్కరించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రజక వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ రజక సోదరులకు అండగా ఉంటుందని ఏదైనా సమస్య ఉన్నచో మా వంతుగా ఆ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులుగా గొట్టాల రామకృష్ణ సంఘం ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా గడ్డం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ వందేళ్ల ఉత్సవాలు ఘనంగా జరుపుకుందాం



**- సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 18 (నిజం చెపుతాం) అర్ధరాత్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో ఆదివారం తేల్ల%శీ% వెంకటరమణ అధ్యక్షతన,జరిగిన అమేర్ధ డబల్ బెడ్ రూమ్, సిపిఐ పార్టీ శాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజాపోరాటాలతోనే మండలంలో రోజు రోజుకు సీపీఐ కి జనాదరణ వస్తుందిని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ అన్నారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. 2025 సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణ లక్ష్యాలను పూర్తిచేసి గ్రామ స్థాయి, మండల స్థాయి మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. సిపిఐ వందేళ్ళ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని అని తెలిపారు ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శులు, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, చెలికాని శ్రీనివాస్, మహిళా నాయకులు, తేజావత్ జయమ్మ, బెజ్జనంపోయిన నాగమణి, వినోద్, రవి, తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫైర్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 18 (నిజం చెపుతాం) లగచర్ల భూసేకరణ,నీటి తరలింపు, సీఎం వరంగల్ పర్యటన,తెలంగాణ లో పండుతున్న పంటల పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనల పై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కామెంట్స్...సీఎం పాలమూరు బిడ్డను అని చెప్పుకుంటూ ప్రాజెక్ట్ ను పదకొండు నెలలు పడుకోబెట్టిండు.కొడంగల్ ఫార్మా సిటీ కి బీమా నుండి ఏడు టీఎంసీ నీళ్లను తరలించడానికి ప్రభుత్వం ప్రత్తిపాదనలు సిద్ధం చేసింది..పాలమూరు ప్రజల నోట్లో మట్టి కోట్టినట్లే అవుతుంది..దేవరకద్ర, మక్తల్, వనపర్తి, కొల్లాపూర్ ప్రాంతాలకు ఇది గొడ్డలి పెట్టు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం ముచ్చర్ల దగ్గర ఫార్మా సిటీ కోసం పద్నాలుగు వేల ఎకరాలు సేకరించింది..ఈ ఫార్మా సిటీ కి గోదావరి నీళ్లను తరలించాలని ప్రతిపాదించాము.ఇది పక్కన పెట్టి కొడంగల్ లో వద్దన్న చోట ఫార్మా సిటీ పెడతాం అంటున్నారు.ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం..మూర?పు చర్య.రైతులను బెదిరించి, భయపెట్టి, బలవంతంగా భూ సేకరణ చేస్తుంది.మళ్ళీ ఫార్మా సిటీ కోసం ఉన్న కొద్ది కృష్ణ నీళ్లను వాడుకోవాలని చూస్తుంది.పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ కొత్తగా అదనంగా నీళ్లు ఇచ్చే పని చేయకుండా...ఉన్న నీళ్లకు గండి కొడుతున్నారు.దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.పాలమూరు రైతుల ప్రయోజనాలు దీర్ఘాలికంగా దెబ్బ తింటాయి.ఏడాది కాలంగా ఒక్క టీఎంసీ ఇచ్చే పనులు చేపట్టలేదు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉంటే ఈ ఏడాది ఒక అరవై శాతం నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుండే.తట్టేడు మట్టి తీయలేదు.. ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు...కాళేశ్వరం నీళ్ళే రాలేదు అని ఎగతాళి చేసుకుంటూ... అబాండాలు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారు..కాళేశ్వరం నీళ్లు లేకపోతే హల్దీవాగు,రిజర్వాయిర్ లకు నీళ్లు ఎట్లా వచ్చాయి.కాళేశ్వరం నీళ్లతో పండించిన రైతులకు తెలియదా?తెలంగాణ లో వ్యవసాయ ఉత్పత్తులు దేశంలో లో నెంబర్ కి ఎలా వచ్చాయి...?పెండింగ్ ప్రాజెక్ట్ లు నిర్ధిష్ట కాలపరిమితి పెట్టుకుని బి ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తి చేసింది.వాటితో పాటు పాలమూరు రంగారెడ్డి లాటి కొత్త ప్రాజెక్ట్ లను ప్రభుత్వం చేపట్టి 90 శాతం పూర్తి చేసింది.భారీ వాగుల మీద 1000 పైగా చెక్ డ్యామ్ లు నిర్మించాము. ఎండాకాలం లో కూడా చెక్ డ్యామ్ లు అలుగు పారుతున్నాయి.ప్రవాహం ద్వారా వచ్చే నీటిని నిల్వ చేసే పని చేయలేదు.సమైక్య పాలనలో చెరువులు, కుంటలను ఎట్లా విధ్వంసం చేసారో పుస్తకాలు రాసారు.తెలంగాణ అందుకే బోర్ల మీద ఆధార పడే వ్యవస్థ వచ్చింది...బి ఆర్ ఎస్ ప్రభుత్వం చెరువులు, కుంటలు మిషన్ కాకతీయ ద్వారా బాగు చేసాం.కాళేశ్వరం, సీతరామ, పాలమూరు రంగారెడ్డి తో పాటు అనేక చిన్న తరహా ప్రాజెక్ట్ లు చేపట్టాము.ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అగ్రగామి పంటలు పండుతున్నాయి అని చెప్తుంది.మీ వల్ల... మీ పని తీరు వల్ల పెరిగాయా?గత ప్రభుత్వం పదేళ్ళ చర్యలతోనే ఇవాళ తెలంగాణ లో పెద్ద ఎత్తున పంటలు పండుతున్నాయి.నీటి పారుదల వ్యవస్థ కెసిఆర్ బలోపేతం చేశారు.వరంగల్ రైతు డిక్లరేషన్ లో ప్రకటించిన ఏ ఒక్క అంశం కాంగ్రెస్ పార్టీ చేయలేదు.రైతు డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్ కి రేపు ముఖ్యమంత్రి పోతున్నాడు.రుణమాఫీ సగానికంటే తక్కువ చేసింది... 36 వేల కోట్లకు గాను... 17 వేల కోట్లు చేసింది.. లెక్కలే చెప్తున్నాయ్.రైతు భరోసా లేదు.. కెసిఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా లేదు...రుణమాఫీ పై ఓట్లు, తిట్లు, భూతులు, శాపనార్ధాలు అయిపోయాయి...కౌలు రైతులకు పన్నెండు వేలు లేదు.కాళోజి కాలక్షేత్రం ప్రారంభోత్సవం కి సీఎం రేవంత్ పోతున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం కి నైతికత ఉందా?కాళోజి పేరు ఎత్తే అర్హత కాంగ్రెస్ పార్టీ కి లేదు.జీవిత కాలం కాంగ్రెస్ పార్టీ మీద పోరాటం చేసి స్ఫూర్తి నింపిన మహనీయులు కాళోజి.వరంగల్ నుండే రైతుల తిరుగుబాటు ప్రారంభం అవుతుంది..అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం పై అసంతృప్తి గా ఉన్నారు.

# అంత మా ఇష్టం...

## సీ కత్తిగూడెం కేంద్రంగా చెలరేగిపోతున్న ఇసుక మాఫియా

### - ఇసుకాసురులు ఆగడాలను అరికట్టాలని వేడుకుంటున్న ఆదివాసీ ప్రజలు

**- రోడ్డెక్కితే ప్రాణాలు హరీ!**

**- పట్టించుకోని మైనింగ్ టిజిఎండీసీ శాఖ**



చర్ల నవంబర్ 18(నిజం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సీ కత్తిగూడెం కేంద్రంగా ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు..ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ కోట్లు దండుకుంటున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.సి కత్తిగూడెం కేంద్రంగా డీ సిల్టింట్ పేరిట ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు.. ఆదివాసీ ప్రజల ఉపాధి నిమిత్తం మంజూరైన ఇసుక ర్యాంపులో రైజింగ్ కాంట్రాక్టర్ పెత్తనం చెలాయిస్తున్నాడనే ఆరోపణలు బలంగా ఉన్నాయి... ఆదివాసీ ప్రజలకు అంతోఇంతో ఆశచూపిన రైజింగ్ కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు చేపడుతూ చెలరేగిపోతున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.సదరు రైజింగ్ కాంట్రాక్టర్ అక్రమాలకు మైనింగ్ టిజిఎండీసీ అధికారులు బ్రహ్మరథం పడుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

**హడలిపోతున్న ప్రజానీకం..**

సి కత్తిగూడెం కేంద్రంగా సాగుతున్న సొసైటీ ఇసుక ర్యాంప్ లో జరుగుతున్న జీరో దందా కారణంగా లారీల హడావుడితో ప్రజలు హడలిపోతున్నారు..ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియక భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలలకు వెళ్ళే పిల్లల నుండి పనికి వెళ్ళే పెద్దల వరకు లారీలతో నానా ఇబ్బందులూ పడుతున్నారు.విస్వసనీయ సమాచారం మేరకు ఆదివారం తెల్లవారు జామున జిపి పల్లి ఇసుక ర్యాంపులో ఓ ఇసుక లారీ లోడుతో దిగిపోయినట్లు తెలిసింది..డ్రైవర్ దిగి చూస్తుండగా వెనుక నుంచి మరో లారీ వచ్చి అతడిని బలంగా ఢీ కొట్ట డంతో తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం..విషమంగా ఉన్న అతనిని భద్రాచలం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది ..పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించినట్లు సమాచారం. విషయం ఇప్పటివరకు బయటకు రాలేదు.ఇదిలా ఉంటే సదరు లారీ డ్రైవర్ మృతి చెందడనే ప్రచారం జరుగుతోంది ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది .. చర్ల మండలం సి.కత్తి గూడెం పంచాయతీలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇసుక ర్యాంప్ లపై తగిన చర్యలు తీసుకోవాలి.జిపి.పల్లిలో యం.పి.పి పాఠశాల విద్యార్థి తల్లిదండ్రులు లారీలకు బయపడి పిల్లలను పాఠశాలకు పంపనటువంటి పరిస్థితి కనిపిస్తుందని,అలాగే ఇసుక లారీలు వలన వచ్చే దుమ్ము, ధూళి పాఠశాల ఆవరణలో పిల్లల తిండి కి చాలా ఇబ్బందికరంగా మారిందని,దాదాపు 1000 కి పైగా లారీలు కత్తి గూడెం ఇసుకరాంపులో ఉన్నాయి. ఇసుక లారీల వలన రోడ్లు మొత్తం గుంతలు గుంతలు పడి ఇతర వాహనాలు తిరగనటువంటి పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు జేబులు నింపుకొని ఇసుక ర్యాంప్ లకు పర్మిషన్లు ఇచ్చి ఇవాళ పట్టించుకునే పరిస్థితి లేదు.దీనికి సమాధానం భద్రాచలం ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి.





**బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి.రమణ, ఆలెం సమ్మయ్య బీజేపీ చర్ల మండలం ప్రధాన కార్యదర్శి ...**

ప్రయాణికులు ప్రాణాలుపోతున్న పట్టించుకోరా?ప్రజల ప్రాణాలంటే ఇంతా చులకన భావం ఎందుకు?సంబంధిత అధికారులు ఎక్కడున్నారు..చర్ల మండలం జిపి పల్లి ఇసుక ర్యాంపు సంబంధించిన లారీలు సీ కత్తి గూడెం వద్ద జాతీయ రహదారిని మూసి వేస్తున్న ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వాహనాలు నడపాల్సి వస్తుంది.. రైతులకి సమస్య వచ్చిందని పేదవాడికి సమస్య వచ్చిందని ఐదు నిమిషాలు ధర్నా చేస్తే ట్రాఫిక్ ఆంక్షలు కి విరుద్ధంగా చేస్తున్నారని వారిపై కేసులు పెడతమనే అధికారులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి



**-పాలెం నాగరాజు గ్రామస్తుడు..**

# ప్రజావాణి నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 18 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధ ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 7 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామనితెలియజేశారు.ప్రజావాణిలోమొత్తం07ఫిర్యాదులు. 6,భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 1,పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా.. ఎన్నికైన లచ్చిరాం నాయక్

**- వరుసగా నాలుగవసారి ఎన్నికైన లచ్చిరాం నాయక్.**

మహబూబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18,( నిజం న్యూస్)ఆదివారం రోజున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రముఖ సెమినార్ హాల్లో తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశం ను నిర్వహించడం జరిగింది. ఈ జిల్లా కౌన్సిల్ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిరోల్ మండలం కొత్తూరు సి)పాఠశాలలోప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఇస్లావత్ లచ్చిరాం నాయక్ ను వరుసగా నాలుగవసారి జిల్లా అధ్యక్షులుగా జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు అందరు కలిసి ఎన్నుకోవడం జరిగింది.అదేవిధంగా, ప్రధాన కార్యదర్శిగా తొర్రూర్ మండలం అమ్మపాలెం పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు గా పని చేస్తున్న తుమ్మ వెంకటేశ్వర్లు ని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే, కోశాధికారిగా జమండ్లపల్లి ప్రధానోపాధ్యాయులు సమ్మెట వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు గా కురవి మండలం నేరడ పాఠశాలప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ బాలాజీ నాయక్ మరిపెడ మండలం తానంచర్ల ప్రధానోపాధ్యాయురాలు అనిత దేవి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ జిల్లా కమిటీ ఎన్నికల కార్యక్రమానికి పరిశీలకులుగా తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాశ్, ఎన్నికల అధికారులుగా రాజేందర్ మధు లు వ్యవహరించారు. ఏకగ్రీవ ఎన్నికల అనంతరం జిల్లా కమిటీ సభ్యుల చేత ఎన్నికల అధికారి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఇస్లావత్ లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన ప్రధానోపాధ్యాయులకు రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.







# బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే మెగారెడ్డి




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ (నిజం చెపుతాం) గోపాల్ పేట్ మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి లచ్చమ్మ (55)అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ నాయకులు ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందా సత్యశీల రెడ్డి తెలుపగ వారు ఎమ్మెల్యే మెగారెడ్డి అభయహస్తం ద్వారా బాధితుడి కుటుంబానికి 5000/-రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.కాంగ్రెస్ పార్టీ ఉప్పరి లచ్చమ్మ కుటుంబానికి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో పేరి లోకారెడ్డి,గంధం వంశీకృష్ణ,ఉప్పరి శంకరయ్య,జోగు బుడ్డయ్య,గొల్ల నాగశేసి,ముచ్చుమారివెంకటయ్య,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చిన్నారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 18 (నిజం (చెపుతాం) వనపర్తి నియోజకవర్గం లోని తాడిపర్తి, బుద్ధారం, చాకలి పల్లి గ్రామాలలో సోమవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సీనియర్ మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, వరి ధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ,ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం గా ఈ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ఇప్పటివరకు 18 వేల కోట్ల రూపాయలు చేసిందని త్వరలోనే మిగతా 12 వేల కోట్ల రూపాయలను పంట రుణమాఫీ కోసం ఖర్చు చేసి సంపూర్ణంగా రుణమాఫీ చేస్తామని రైతు భరోసా పథకం కింద రైతులకు ఇవ్వాల్సిన ?7500 నిధులు కూడా ఈ నెలలో ప్రభుత్వం రైతుల అకౌంట్లో జమ చేస్తుందని ఆయన వెల్లడించారు, అంతేకాక రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు వరి ధాన్యం సన్న వరి ధాన్యం పై క్వింటాలకు 500 రూపాయల బోనస్ కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఎక్కడ చూసినా రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ తమ పండించిన పంటను తరలిస్తున్నారని అన్నారు, ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యం డబ్బులను రైతులు అకౌంట్లో వెంటనే వేస్తున్నామని చిన్నారెడ్డి తెలిపారు, అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు తీసుకు వస్తున్న వరి ధాన్యంతో పాటు వేరుశనగ పంటకు గిట్టుబాటు ధరతో పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ధాన్యం ఎక్కడ కూడా జాప్యం చేయకుండా కొనుగోలు జరుగుతుందని పేర్కొన్నారు, మార్కెట్ యార్డులో రైతులకు ఇతర వసతులతో పాటు ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఆటంకం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్య శిలా రెడ్డి, డిఆర్డిఏ అధికారి అరుణ వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10,000 రూపాయల ఆర్థిక సాయం.



కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్దిక్ నవంబర్ 18 ( నిజం చెపుతాం ):- కడ్తాల్ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న టోల్ ప్లాజా దగ్గర ఆదివారం సాయంత్రం ఆగి ఉన్న లారీని ఢీకొని తుప్పరి రాజు, సిద్ధిగారి మహేష్ అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈరోజు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వారి మృతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున 10,000/వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. గోలి శ్రీనివాస్ రెడ్డి తన అభిమాని తుప్పరి రాజు కుటుంబానికి 10,000 వేలు, మహేష్ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, నాయకులు అంజి, మహేష్, శ్రీకాంత్,వెంకటేష్, కృష్ణ, శివ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లగచర్లలో మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ అరెస్ట్...



## - లగచర్లలో జాతీయ ఎస్టీ కమిషనర్ ను కలవకుండా మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ను ముందస్తు అరెస్ట్ చేసిన కడ్తాల్ పోలీసులు.

కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్దిక్ నవంబర్ 18 ( నిజం చెపుతాం ):-లగచర్ల గ్రామంలో ఫార్మ భూసేకరణలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని పరిశీలించేందుకు ఈరోజు జాతీయ ఎస్టీ కమిషనర్ జాలోతు హుస్సేన్ లగచర్లలో పర్యటించనున్నారు. ఈ సందర్భంలో ఎస్టీ కమిషనర్ హుస్సేన్ ను కలవకుండా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తో పాటు స్థానిక నాయకులను ముందస్తుగా కడ్తాల్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లగచర్ల గిరిజనులకు అన్యాయం జరుగుతుంటే కళ్ళారా చూస్తూ ఊరుకోలేమని, న్యాయం కోసం ఎస్టీ కమిషనర్ ను కలవడానికి బయలుదేరిన తమను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని తెలిపారు. తన జాతి జనుల కోసం పోరాడుతుంటే రేవంత్ సర్కార్ అక్రమంగా కేసులు పెడుతుంటే చూస్తూ ఊరుకోలేమని తెలిపారు అలాగే తన జాతి జనులు బాగోగుల కోసం ఎన్నిసార్లైనా జైలుకి వెళ్ళడానికి సిద్ధమని హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మానుకొని అక్రమంగా అరెస్టు చేసిన గిరిజనులను వెంటనే విడుదల చేసి వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్,మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ శారదా పండు, నాయకులు శ్రీను,మహేష్,అంజి,శ్రీకాంత్,రాజు,జగన్, రాజేష్,భీమన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జంట హత్యలో కేసు నమోదు చేసిన పోలీసులు

మాడ్గుల నవంబర్ 18 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని నాగిల్ల గ్రామంలో ఆదివారం జరిగిన జంట హత్యలో కేసు నమోదు చేసినట్టు మాడ్గుల సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఐ జగదీష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని నాగిళ్ళ గ్రామానికి చెందిన భర్కని యాదయ్య (54), భార్య సుగుణమ్మను హత్య చేసిన కేసులో 8 సంవత్సరాలు చర్లపల్లి జైల్లో శిక్ష అనుభవించి జైలు నుండి విడుదలై గత రెండు సంవత్సరాల నుండి స్వగ్రామ్ నాగిళ్ళలో ఒంటరిగా నివాసం ఉంటున్నాడు.అతనికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడు. ఆదివారం సాయంత్రం 04:00 గంటలకు యాదయ్య బామ్మర్ది యాచారం మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన గడ్డం శ్రీన(40)మాడ్గుల మండలంలోని నాగిల్ల గ్రామంలోని బంధువుల ఇంటిలో జరిగిన ఓ ఫెస్టివల్ కు హాజరయ్యాడు. అదే గ్రామానికి చెందిన బావ బర్కం యాదయ్య ఒంటరిగా నివాసం ఉండడంతో అతనితో మాట్లాడాలని బామ్మర్ది గడ్డం శ్రీను బావ యాదయ్య ఇంటికి వెళ్ళాడు. ఇద్దరు ఇంటిలో కాసేపు మాట్లాడుకొని వారి మధ్య వాగ్వాదం జరగడంతో బావ యాదయ్య బామ్మర్ది శ్రీను ఒకరికొకరు దాడి చేసుకోవడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు సర్కిల్ ఇన్ స్పెక్టర్ జగదీష్ వెల్లడించారు. ఈ విషయంపై గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొజ్జ రామేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు




నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

## సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏసిపి కెవిపి రాజు...

జంట హత్య కేసులో సంఘటన స్థలాన్ని ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు సందర్శించి వివరాలను సేకరించి మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అనంతరం మృతదేహాలను వారి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

# జానమ్మ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తాం

## - గత పాలకుల వైఫల్యంతోనే అభివృద్ధికి నోచుకోని జానమ్మ చెరువు



షాద్ నగర్ (నిజం చెపుతాం )నవంబర్ 18 షాద్ నగర్ పట్టణ నడిబొడ్డులో ఉన్న జానమ్మ చెరువును సుందరీ కరణ చేసి మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో ఉన్న జానమ్మ చెరువు సుందరీకరణ కోసం శంకుస్థాపన చేశారు. సుమారు రెండు కోట్ల నిధులతో జానుముచెరువును సుందరీ కరణ చేయడంతో పాటు చెరువులో పర్యటించే విధంగా బోటు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రజలు ఆహ్లాదంగా పర్యటించే విధంగా జానమ్మ చెరువును సుందరీ కరణ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పీర్ల బావిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. ఈ అభివృద్ధి పనుల్లో రెండు కోట్ల కంటే ఎక్కువ నిధులు అవసరమైతే నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# దర్జాగా ఫుట్ పాత్ కబ్జా....





## - పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు...

గండిపేట్, నవంబర్ 18 (నిజం చెపుతాం): రోజురోజుకు పుట్ ఫాత్ అక్రమమణలు జోరందుకున్నాయి. సాధారణ రోడ్లపైనే కాదు. వీఐపీ మూవ్‌మెంట్ ఉండే రోడ్ల పరిస్థితి అలాగే మారింది. లక్డీకాపూల్ నుండి మెహిదీపట్నం వైపు వెళ్లే మహావీర్ ఆసుపత్రి ఎదురుగా ఉండే టీఎన్జీఓ రంగారెడ్డి జిల్లా కార్యాలయం చుట్టూ ఆక్రమణలు ఇబ్బడి ముబ్బడిగా వెలిశాయి. ఈ రూట్లో నిత్యం ఏదో ఒక సమయంలో వీఐపీ మూమెంట్ ఉంటుంది. సీఎం సహా ఇతర మంత్రులందరూ ఇదే దారిలో వెళ్తుంటారు. ఇక్కడ వెలిసిన వాణిజ్య సముదాయల ముందు పుట్ పాత్ లను సైతం ఆక్రమించారు. పుట్ ఫాత్ బిజినెస్ కారణంగా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. రోడ్డు ఇరువైపులా వినియోగదారులు తమ ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. వాణిజ్య సముదాయాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం లేకపోవడం, పుట్ ఫాత్ లు అక్రమణలకు గురికావడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ అంతరాయం ట్రాఫిక్ పోలీసుల తల ప్రాణం తోకకు వచ్చినట్లవుతోంది. స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత, పాదచారుల ఆందోళనలు అధికం కావడం తో ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇక సర్కిల్-12 టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత కారణంగా వారు బయట తిరిగే పరిస్థితి లేకుండా పోయింది. పాదచారులు అడుగు పెట్టడానికి కూడా చోటు లేకపోవడం తో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయి. గడచిన నెల రోజుల కాలంలో మూడు ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా మరో ఘటనలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవల మరొక ఘటనలో ఒక డ్రైవర్ మద్యాన్ని సేవించి నిలోఫర్ కేఫ్ వద్ద బీభత్సం సృష్టించాడు. ఈ ఘటనలో 12 మంది గాయాల పాలయ్యారు. పాదచారుల విషయంలో హైకోర్టు గతంలో సీరియస్ గా ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది.కాబట్టి ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బంది స్పందించి టీఎన్జీఓ రంగారెడ్డి జిల్లా కార్యాలయం వద్ద వెలసిన పుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# బీసీ కులాలకు న్యాయం జరగాలంటే



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నవంబర్ 18 (నిజం చెపుతాం న్యూస్) బీసీ కులాలకు న్యాయం జరగాలంటే బీసీ- సి లో ఉన్నటువంట బీసీ- ఈ లో ఉన్నటువంటి మైనార్టీలను (ముస్లిం ) తొలగించినప్పుడు మాత్రమే బీసీ కులాలకు న్యాయం జరుగుతుంది - చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బీసీ కులగనను స్వాగతిస్తున్నాం కానీ రాష్ట్ర ప్రభుత్వం బిసి- సి ఉన్నటువంటి క్రిస్టియన్లను, బీసీ- ఈ లో ఉన్నటువంటి మైనార్టీలను (ముస్లిం ) లను తొలగించినపుడు మాత్రమే వారికి నాయ్యం జరుగుతుంది తొలగించకుండా వారిని అదే విధంగా ఉంచితే బిసి లకు ద్రోహం చేసిన పార్టీగానే కాంగ్రెస్ పార్టీగానే మిగిలిపోతుంది దీని విషయంలో కాంగ్రెస్ పార్టీ మరియు బి.ఆర్.ఎస్ తమ వైఖరిని వెల్లడించాల్సిన అవసరం ఉంది గత స్థానిక సంస్థల ఎలక్షన్ లో బీసీల రిజర్వేషన్లు తగ్గించి బి ఆర్ ఎస్ పార్టీ మోసం చేసింది అదేవిధంగా బి.ఆర్.ఎస్ పార్టీ ముస్లిం లకు 4% నుంచి 12% పెంచి రిజర్వేషన్ కల్పిస్తామని చేపిన విషయాన్ని తెలంగాణ సమాజం ఇప్పటికీ మర్చిపోలేదు గత 75 సంవత్సరాల కాలం నుంచి కూడా బీసీలు రిజర్వేషన్ల విషయంలో ఆన్యాయనికి గురవుతున్నారు వీళ్ళని చేర్చడం ద్వారా రాబోయే రిజర్వేషన్ లో కూడా అన్యాయం జరుగుతుంది దీని విషయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రంగాలలో ఉన్నటువంటి బీసీ బీసీ సంఘాల నాయకులు ఏకమై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యచరణ చేయాల్సిన అవసరం ఉంది గతంలో 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు 4% రిజర్వేషన్లు అమలు చేసి బిసి- ఈ లో 14 ముస్లిం కులాలను చేర్చి బీసీ రిజర్వేషన్లలలో కోత పెట్టిన విషయం వాస్తవం కాదా ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ కుల గణన చేసిన తర్వాత ముస్లింలకు రిజర్వేషన్లు పెంచి బీసీ రిజర్వేషన్ లో కోత పెట్టడం ఖాయం ఇలా చేయడం చేయడం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో బీసీ లకు ఆనాయ్యం జరుగుతుందిఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకొని బీసీ కులాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం

# బస్సులు వెయ్యండి సార్..!

## - కల్వకుర్తి డిపోలో బస్సుల సంఖ్య పెంచాలని సిఐటీయు డిమాండ్.




కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 18 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని కల్వకుర్తి బస్టాండ్ నుండి ఆర్టీసీ బస్సులు పల్లె పల్లెకు వేయాలని అదేవిధంగా కొత్త బస్సులు కొనుగోలు చేసి స్టాప్ ను పెంచాలని పనిభారం తగ్గించాలని గత రెండు నెలల క్రితం బస్టాండ్ ఆవరణలో నిరసన ధర్నా చేయడం జరిగిందని అదేవిధంగా ఏ బస్సు చూసిన విపరీతమైన రద్దీ ఉండటం వల్ల ప్రయాణికులు సీట్లు దొరికే పరిస్థితి లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు తెలిపారు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలంటే బస్సులు సిబ్బందిని పెంచడం తప్ప వేరే మార్గం లేదని తెలియజేయడం జరిగినది.

# శ్రీ చైతన్య హై స్కూల్ నిర్వహించిన ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన




కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 18 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు వారి కరికులంలో భాగంగా నిర్వహించే స్మార్ట్ లవింగ్ ప్రోగ్రామ్ ద్వారా ప్రజలలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రూల్స్ లో భాగంగా ప్రజల క్షేమం కొరకు సోమవారం నాడు పట్టణంలో పలు కాలనీలలో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన ఏజియం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా శ్రీ చైతన్య యజమాన్యం నిర్వహించిన ' సేఫ్ ఇండియా ' కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన పరిచేందుకు గాను సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షహజాద్ అహ్మద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో భావితరాల బాధ్యతను, పాటించవలసిన నియమాలను తెలియజేశారు. ఇటీ కార్యక్రమానికి అకాడమిక్ కో-ఆర్డినేటర్ గోపి, అకాడమిక్ డీన్ భాస్కరా చారి, సి - ఇంచార్జ్ రాఘవేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గ్రూప్ - 3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 18 ( నిజం న్యూస్) ఈనెల 17, 18 తేదీల్లో టీజీపీఎస్సీ నిర్వహించే గ్రూప్-3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో 4200 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 13 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలలో 4 ఫ్లయింగ్ స్క్వాడ్, 45 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, 4 రూట్ ఆఫీసర్లు, 13 మంది చీఫ్ సూపర్డెంట్లు, 15 మంది పిడబ్ల్యూడి క్యాండిడేట్స్ ఉంటారని తెలిపారు. కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ స్ట్రాంగ్ రూమ్ లోకేషన్ అని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులంతా నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈనెల 17వ తేదీన పేపర్ 1 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుండగా 1:30 లోపే కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. ఈనెల 18వ తేదీన పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. నిర్దేశిత సమయం దాటిన తర్వాత, అభ్యర్థులను లోపలికి అనుమతించ బోమని తెలిపారు.అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు.పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు, విద్యార్థులకు చెక్ చేసి పంపడం తదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు తెలియజేశారు.



# ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన కొత్త కురుమ సత్తయ్య



మాడ్గుల నవంబర్ 18 (నిజం చెపుతాం): కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని రాష్ట్ర కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్ సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా కోఅపరేటివ్ అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్యను,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచార వెంకటేశ్వర గౌడ్ మాడ్గుల మండలంలోని అవురుపల్లి గ్రామానికి నూతన వ్యవసాయ సహకార సంఘం మంజూరు చేయాలని కోరినట్లు వైవిగౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిల్లకంటి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 18 ( నిజం న్యూస్) జిల్లా కేంద్రంలో వివిధ కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్-3 రాత పరీక్ష పరీక్షా కేంద్రాలను ఆదివారం జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ పరిశీలించారు. పరీక్షా సరళిని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని సూర్య లక్ష్మి డిగ్రీ కళాశాల, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్, రవితేజ స్కూల్, సోషల్ వెల్ఫేర్ కాలేజ్ నందు పరీక్షా కేంద్రాలను సందర్శించి పోలీసు అధికారులు సిబ్బంది కి తగు సూచనలు చేశారు. పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూం కు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు



డిఎస్పి ఎన్ లింగయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తది తరులు పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్"గ్రాండ్ ఓపినింగ్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

భద్రాచలం నవంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని ప్రధాన కూడలి అంబేద్కర్ సెంటర్ నందు సరికొత్త హంగులతో బెంగుళూరు స్థాయి అధునాతన పరికరాలతో అందుబాటులోకి వచ్చిన,సిటీ స్టైల్ జిమ్'ను ప్రోప్రైటర్, రామిరెడ్డి ఆహ్వానముమేరకు హాజరై.రిబ్బన్ కట్ చేసి ప్రారంభానికిశ్రీకారంచుట్టిన నియోజకవర్గశాసనసభ్యులు.ప్రజాసేవకులు,తెల్లంవెంకటరావు,ఈసందర్భంగావ్యాయామ పరికరాలను పరిశీలించిన అనంతరం,ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి, దేవుని ప్రతిమతో కూడిన మెమోంటోని అందజేసిన జిమ్ యాజమాన్యంఈకార్యక్రమంలోభద్రాచలం మండల నాయకులు రత్నం రమాకాంత్ లకావత్ వెంకటేశ్వర్లు,చాట్ల రవికుమార్,మామిడి పుల్లారావు, చిచ్చోడి శ్రీరామ్మూర్తి,పిలక వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 18 ( జిల్లా ప్రతినిధి) జిల్లా కోర్టులోనిజిల్లా న్యాయ సేవాదికార సంస్థ లో స్టెనో/ టైపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలపోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 30 సాయంత్రం 5 గంటలలోగా చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా కోర్టు ప్రాంగణంలోనిన్యాయ సేవా సదన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.ఆంగ్లంలో హయ్యర్ గ్రేడ్‌లో టైప్‌రైటింగ్‌లో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో ఉత్తీర్ణులై ఉండా లన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ లో పరిజ్ఞానం లేదా అర్హత కలిగి ఉండాలనీ రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ కు స్టేట్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్వహించే ఎస్.ఎస్.సి పాస్ అయి ఉండాలని,అభ్యర్థులు 18 సంవత్సరంలు పూర్తి అయి సెప్టెంబర్ ఒకటి 2024 నాటికి 34 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. ఎస్సి, ఎస్ టి, బిసి, ఈ డబ్ల్యూ ఎస్లకు 5 సంవత్సరాల సడలింపు, వికలాంగులకు 10 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్ మెను తెలంగాణ స్టేట్ అండ్ సబర్డినేట్ సర్వీస్ రూల్స్ ప్రకారం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుతో ఓ.సి, బి.సి. అభ్యర్థులు 800 రూపాయలు డిడి, ఎస్సి, ఎస్ టి అభ్యర్థులు 400 రూపాయలు డి.డి లతో ది సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, నారాయణపేట పేరున చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు జిల్లా కోర్టు వెబ్‌సైట్(హెచ్టిటిపి//నారాయణపేట. డీకోర్ట్స్. జి ఓ వి. ఇన్) ద్వారా సంప్రదించాలన్నారు.

## రెండోవ రోజు గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్



రామగుండం నవంబర్ 18. (నిజం చెపుతాం) కమీషనరేట్ 66 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న గ్రూప్-3 పరీక్ష. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది సెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్ (144సెక్షన్)అమలు.రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి పెద్దపల్లి జోన్ పరిధిలోనీ సేంట్ క్లియర్ స్కూల్, ఎన్టీపీసీ,గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల జోన్ పరిధిలోని సిసిసి నస్పూర్ సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల,ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ , మంచిర్యాల పట్టణం లోని ఆర్ బి హెచ్ వి స్కూల్, తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి,పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు,సలహాలు చేశారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్,గ్రూప్ %×××% ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్,తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మహారాష్ట్రలో... గెలుపు మాదే..

### - మంత్రి పొన్నం ప్రభాకర్

రామగుండం నవంబర్. 18. ( నిజం చెపుతాం)మహారాష్ట్ర చంద్రాపూర్ జిల్లా రాజుర నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారానికి వెళ్తూ..మార్గ మధ్యలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ తో కలిసి,మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇలా అన్నారు.మహారాష్ట్రలో 20వ తేదీన జరిగే కాంగ్రెస్ గెలుస్తుంది.కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం ఏర్పడుతుంది. బిఆర్ఎస్,బిజెపి ఒకరికొకరు కలిసి రాష్ట్రంలో కాంగ్రెస్ ను విమర్శించే ప్రయత్నం చేస్తున్నారు.మహారాష్ట్రలో కాంగ్రెస్ - కాంగ్రెస్ మిత్రపక్షాల విజయానికి స్పష్టమైన సంకేతాలు రాగానే, తెలంగాణ బిజెపి నాయకత్వం డైవర్షన్ పాలిటిక్స్ కింద మూసి నిద్ర చేపట్టారు.కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ కు ఓటు వేయద్దు,అని చెప్తున్నారు.అంటే బిజెపి ఓటు వేయాలని చెప్తున్నారు.బండి సంజయ్ మాట్లాడుతూ,కేటీఆర్ కుటుంబంను కాంగ్రెస్ ప్రభుత్వం రక్షిస్తుంది అంటున్నారు.గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ తెలంగాణలో బిజెపి కేంద్రంలో అధికారంలో ఉన్నారు.ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ లాగా వ్యవహరించారు. మేము బీఆర్ఎస్ మీద తెలంగాణలో బిజెపి మీద జాతీయస్థాయిలో సైతాన్కపరంగా వ్యతిరేకంగా పోరాడుతున్నాం. బిజెపి తో కాంగ్రెస్ పార్టీ ఆలోచన దరిదాపుల్లో కూడా ఉండదు.దానిని కూడా వక్రీకరిస్తూ..బిజెపి నేతలు మాకు కవచం లా ఉన్నారని అనడం అర్థరహితం.టిఆర్ఎస్ మాకు ప్రధాన ప్రతిపక్షం వీళ్ళతో మేము ఎలా కలుస్తాం. వీళ్ళిద్దరి మాటలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.వీళ్లు ఢిల్లీలో దోస్తీ, గల్లీలో కుస్తీలాగా.. అన్ని బిల్లులకు పార్లమెంట్లో మద్దతు తెలిపారు. రైతు వ్యతిరేక చట్టాలు, నోట్ల రద్దు, రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి ఎన్నికలు పార్లమెంట్లో జరిగే ప్రతి ప్రొసీడింగ్స్ కి,బీజేపీ కి బిఆర్ఎస్ మద్దతు ఇచ్చింది.పదేళ్ల వాళ్ళ అవినీతి నుండి రక్షించుకోవడానికి కేంద్రంతో అనేక సత్సంబంధాలు నెలకొల్పుతున్న పార్టీ బిఆరెస్. టిఆర్ఎస్ హయాంలో అనేక అక్రమాలు జరిగాయి. జైలుకు పంపుతం కాళేశ్వరం అక్రమాలు జైలు అని చెప్పి..జైలుకు ఎందుకు పంపలేదు.కేంద్రంలో మీరే అధికారంలో ఉన్నారు కదా..కాళేశ్వరం మీద ఎంక్వయిరీ కమిషన్ వేసాం విచారణ జరుగుతుంది.అనేక అక్రమాలు బయటకు వస్తున్నాయి. ఇవన్నీటిని చూసి బిజెపి శరణు కొడితే బీజేపీ తెలంగాణ ప్రభుత్వం బలహీనం చేయాలని, ఎన్నికైనప్పటినుండి ప్రభుత్వం కూలుతుందని చెప్తున్నారు. ఒకరు మ్యూజిక్ వాయిస్తే మరొకరు పాట పాడుతున్నారు. ఇద్దరు ఒకటే వాని..ఒకటే బాణి. తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజా విజయోత్సవాలు రుగుతున్నాయి.19వ తేదీ ముఖ్యమంత్రి నేతృత్వంలో వరంగల్ లో ఇందిరా మహిళా శక్తి చైతన్య సదస్సు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు ఆర్టీసీ మహిళలకు ఉచిత బస్సు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ , ఆరోగ్య శ్రీ,ఇందిరమ్మ ఇళ్లు,రైతు రుణమాఫీ అనేక కార్యక్రమాలు



చేపట్టాం ఆర్థికంగా మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులు చేశారు. పరిపాలన దక్షతతో ఇవన్నీ కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రజా పాలనలో ప్రజా విజయోత్సవాల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాల్గొనాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లోపు,క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయాలి.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి- ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ

ఏటూర్ నాగారం నవంబర్18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి.చిత్ర మిశ్ర ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (13) దరఖాస్తులను చిత్ర మిశ్ర. ఐ.ఏ.ఎస్ ఐ.టీ.డీ.ఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.1.గంపోనిగుడెం గ్రామం మంగాపేట మండలం ములుగు జిల్లా కి చెందినా గొప్ప వీరయ్య ములుగు జిల్లా షెడ్యుల్ ఏరియా ఏజెన్సి ప్రాంతము ఖనిజ సంపద తరలి పోతున్నందున గోదావరి నది ఇసుక క్వారీల నందు ఒక క్యూబిక్ మీటర్ కు 5 రూపాయల చిప్పున హైకోర్ట్, సుప్రింకోర్టు కర్చుల నిమిత్తం జనరల్ గిరిజన సంఘాలు ఎటువంటి ఆదాయం లేనందున వసూలు చేసుకొనుటకు తమ ఆదేశాలు ఇచుట గూర్చి దరకాస్తు చేసినారు.2. ఆకుల వారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా ఈసం రాజు నేషనల్ హాయ్ వే 163 మరియు ములుగు జిల్లా ఏటూర్ నాగారం గ్రామ గోదావరి కరకటకు, వ్యవసాయ భూములకు పొంచి ఉన్న ప్రమాదానికి పరిష్కారం గూర్చి దరకాస్తు చేసినారు.3. ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా పోడెం బాబు వైస్ చైర్మెన్ ఆకులవారి ఘనపురం పరిది సర్వే నెం.208,209 షెడ్యుల్డ్ ఏరియా భుబాగం లో నివసిస్తున్న గిరిజన, గిరిజనేతరుల వివరాల సర్వే గురించి దరకాస్తు చేసినారు.4. నిమ్మగూడెం గ్రామం మహాముత్తారం మండలం ములుగు జిల్లా కి చెందినా చిడం రవీందర్ తండ్రి పేరు లక్ష్మయ్య అను నేను హిందీ పండిత్ ట్రైనింగ్, టెట్ పాసై ఉంటిని కావునా ఐటీడీఏ ద్వారా వెలువడిన నోటిఫికేషన్ తేది: 07-10-2023 నాటి నోటిఫికేషన్ గూర్చి దరకాస్తు చేసినారు.5. గంపోనిగుడెం గ్రామం మంగపేట మండల్ ములగు జిల్లా కి చెందినా గొప్ప వీరయ్య మంగపేట తహసిల్/మండలం షెడ్యుల్డ్ ఏరియా ఏజెన్సి ప్రాంతం మంగపేట తెలంగాణా సెంటర్ బొర్రాయి గ్రామ దేవత ఆవరణం లో జిల్లా కలెక్టర్ మరియు మండల తహసిల్దార్ ఎలాంటి అనుమతులు తేసుకోకుండా రాత్రి వేళల్లో దొంగతనముగా, అక్రమంగా, దౌర్జన్యం గా బెదిరింపుతో పెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించుట గూర్చి దరకాస్తు చేసినారు.6. తిమ్మాపురం గ్రామం మంగపేట్ మండల్ ములుగు జిల్లా కి చెందినా పోలేబోయిన సుమలత తండ్రి పేరు నాగయ్య టీడబ్ల్యూ ఆర్జేసి ఏటూరునాగారం నందు జెనెరల్ ఫౌండేషనల్ కోర్స్ గా అవకాశం కలిపించుట గూర్చి దరకాస్తు చేసినారు.7. ఆకుల వారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా ఈసం రాజు ఎల్టీఆర్ చేసెనో2023 విచారన గూర్చి దరకాస్తు చేసినారు.8. ఆకుల వారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా ఈసం రాజు ప్రాజెక్ట్ అధికారి కోర్టు లో విచారణలో ఉన్న ఎల్టీఆర్ కేస్/42/2022 విచారణ గూర్చి దరకాస్తు చేసినారు.9. గోగు మల్లయ్య గారు ఎస్సి వర్గీకరణ చేపట్టినట్లయితే నేతకాని ఎస్సి కులాన్ని (ఎ) కేటగిరిలో చేర్చుట గూర్చి దరకాస్తు చేసినారు.10. ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందిన గొర్ల బాల స్వామీ తండ్రి సంతోష్ మా తండ్రి యగు గొర్ల సంతోష్ గత పీవో వద్ద బంట్రోతు గా పని చేస్తూ ఆకస్మాత్తు గా చనిపోయినాడు అందుకు నేను డ్రైవర్ నా నాకు అనుబవం ఉన్నది కావునా నాకు ఎందులో నైన డ్రైవర్ గా పని కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.11. చెరుకూరు గ్రామం వాజీడు మండల ములుగు జిల్లా కి చెందినా యాలం కవిత భర్త భూపతి రావ్ నా భర్త గారు చనిపోయారు కావున నాకు ఆర్థిక భరోసా కలిగిస్తారని దరకాస్తు చేసినారు.12. ఆంజనేయ తండ గ్రామం గూడూర్ మండల్ మహబూబాబాద్ జిల్లా కి చెందినా బోడ నంద తండ్రి కాస్య కరెంట్



మోటార్ మరియు కార్రెంట్ కనెక్షన్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.13. గంపోన్ గూడెం గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా గొప్ప వీరయ్య ములుగు జిల్లా లో షెడ్యుల్డ్ ఏరియా ఏజెన్సి ప్రాంతము ఖనిజ సంపద తరలి పోతున్నందున ఏటూర్ నాగారం మండలం చిన్నబోయినపల్లి వద్ద ఆదివాసి మైనింగ్ చెక్ పోస్టు మంజూరు చేసి హైకోర్టు సుప్రీం కోర్టు కర్చుల నిమిత్తం ప్రతి లారీకి ఒక 1000 రూపాయల చొప్పున జనరల్ గిరిజన సంఘాలు ఎటువంటి ఆదాయం లేనందున వాసులు చేసుకొనుటకు తమ ఆదేశాలు ఇచ్చుట గూర్చి దరకాస్తు చేసినారు.ఈ కార్యక్రమంలో ఎమ్.రాజ్ కుమార్ ఏవో ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం,. ప్రతాప్ రెడ్డి డి.ఎం.జి.సి.సి. ఏటూర్ నాగారం .ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆర్.ఐ.టి.ఐ. ఏటూర్ నాగారం .ఈ.ప్రభాకర్ ఏ ఈ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం .మరియు ఇతర సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి

### - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు.



ఏటూరునాగారం(ములుగు) నవంబర్18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ - 13పెన్షన్లు - 2ఇందిరమ్మ ఇళ్ల - 1ఉద్యోగ ఉపాధి కొరకు - 1ఇతర శాఖలకు సంబంధించినవి - 9మొత్తం 26 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఇంచార్జీ సంపత్ రావు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, విద్యుత్ శాఖ డిఈ ఇంచార్జీ సదానందం, డి ఎ ఓ తేజోవతి, డి డబ్లుఓ ఇంచార్జీ శిరీష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణి

ఏటూరునాగారం నవంబర్ 18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ బడే నాగ జ్యోతి , మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద నాయక్ చొరవతో ఏటూరునాగరానికి చెందిన ఎస్ చెంచయ్య కి 47.500 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా,సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, వావిలాల రాంబాబు, మెరుగు వెంకటేశ్వర్లు, బట్టు రమేష్, పాలకుర్తి విజయ్, బూర వెంకన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నరసింహుల పేటలిమండల కేంద్రంలో కల్తీ విత్తనాల కలకలం



నరసింహుల పేట (18) నిజం న్యూస్ మన నరసింహుల పేట మండలంలోని నర్సింహులు పేట గ్రామ నివాసులు ఆయిన కాజా మొహమ్మద్దీన్ మరియు చెన్నూరి నర్సింహారెడ్డి సంబంధించి వరి పొలంలో యశోద సీడ్స్ వారి జైశ్రీరామ్ గోల్డ్ విత్తనాలకి సంబంధించి ఫిర్యాదు అందిన వెంటనే ది: 15.11.2024 సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వరి పొలాలని పరిశీలించడం జరిగింది. దానిలో భాగంగా కాజా మొహమ్మద్దీన్ గారు 4 ప్యాకెట్స్ మరియు చెన్నూరి నర్సింహారెడ్డి గారు ఒక ప్యాకెట్ వరి విత్తనాలు ఉపయోగించడం జరిగింది. వరి పంట కోత దశకు రావటం వలన బేరుకులని గుర్తించడం కష్టతరంగా మారింది. వారి దగ్గర నుండి ఫిర్యాదు అందిన వెంటనే తక్షణ చర్యల నిమిత్తం విత్తన చట్టం ప్రకారం, 1983 ఉన్నతాధికారులకు సమర్పించడం జరిగింది. తర్వాత వారికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సన్నధాన్యానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం అనుసరించే నాణ్యత ప్రమాణాలని మరియు సన్నధాన్యానికి సంబంధించి బోనస్ 500 రూపాయలు ఇస్తుందని వారికి తెలిపారు. సన్న గింజ పొడవు, వెడల్పు మరియు నిష్పత్తి గురించి వివరించడం జరిగింది. దీన్ని ఇటువంటి నిర్లక్ష్య ధోరణలతో వివరించలేదని తెలుపుతున్నాను. ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం అనుమతి ఉన్న దుకాణా దారుల ద్వారా మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి విత్తన రసీదు పంట కాలం ముగిసే వరకు దగ్గర ఉంచుకోవాలని రైతులకు అవగాహన కల్పించాను. అలాగే, నిబంధనలు పాటించని విత్తన డీలర్లు మరియు కల్తీ విత్తనాలు అమ్మే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరిస్తున్నాను. జిల్లా వ్యవసాయ కార్యాలయం నిర్దేశించిన విత్తన విత్తన నమూనాలు, ఎరువుల నమూనాలు మరియు పురుగు మందుల నమోనా తీసి తనిఖీ పరీక్ష నిమిత్తం సంబంధిత ప్రయోగశాలకి పంపించడం జరిగింది. ఉన్నతాధికారులు తెలిపిన విధంగా మన మండలంలో ప్రతి వారానికి పదిమంది డీలర్ల దుకాణాలలో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ మరియు ఈపాస్ స్టాక్ ని తనిఖీ చేస్తామని తెలుపుతున్నాను. వ్యవసాయ శాఖ అధికారులు మామూలు మత్తులో జోగుతున్న వార్త పూర్తిగా అసత్యమని తెలుపుకుంటున్నాను.

## 1వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభించిన స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 18(నిజం న్యూస్ ) మున్సిపల్ నిధుల నుండి 20 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్ల పనుల ప్రారంబిం చినట్లు స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం అన్నారు గుంటి సంజీవ ఇంటి నుండి కొల్లాపురం రాజేష్ ఇంటి వరకు సీసీ రోడ్డు వరకు గద్దె కనకయ్య ఇంటి నుండి వరికల భాస్కర్ ఇంటి వరకు సీసీ రోడ్డు. సాధబోయిన రమేష్ ఇంటి నుండి నంది ఉపేందర్ ఇంటి వరకు సీసీ రోడ్డు.గుంటి సురేందర్ ఇంటి నుండి ఎండి ముషరద్ ఇంటి వరకు సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు.వార్డు ప్రజల చేత కొబ్బరికాయలు కొట్టించి.. సీసీ రోడ్ల పనులు వేగవంతం చేసి..ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కాంట్రాక్టర్ ను కోరిన స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం గారు. ఈ సందర్భంగా 1వ వార్డు ప్రజలు స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం గారికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం



వ్యక్తం చేసినారు..ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## విద్య, వైద్యం,ఉపాధి, ప్రభుత్వమే కల్పించాలని అదనపు కలెక్టర్ కి వినతి పత్రం

### - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 18 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈ బీసీ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఈ ఐదింటిని ప్రభుత్వమే కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ మాట్లాడుతూనిరుపేదలైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, పేద ప్రజలైనటువంటి వారికి ప్రభుత్వమే ఆధ్యాత్మికమైనటువంటి ఉచిత వైద్యాన్ని అందించాలని, అర్హతతో కూడినటువంటి ఉపాధిని ప్రజలందరికీ గౌరవమైనటువంటి పనిని అందించాలని, ఇల్లు లేని వారికి 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లును కట్టించి నిరుపేదలకు అందించాలని, ఒక ఎకరం నీటి సౌకర్యం కలిగినటువంటి భూమిని పేద ప్రజలకు అందించాలని ఈ ఐదు అంశాల ద్వారానే ప్రజల మౌలిక మార్పు జరుగుతుందని మాకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే 6 గ్యారంటీలు వద్దు ఈ ఐదు గ్యారంటీలే అత్యవసరంగా అమలు చేయాలని ధర్మ సమాజ్





పార్టీ ప్రభుత్వం ముందు డిమాండ్ చేస్తుంది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లా స్వామి కోశాధికారి బంకల ఆంజనేయులు కార్యదర్శి జిల్లా నాయకులు బలరాం లక్ష్మణ్ నాగరాజు మండల నాయకులు రాము,వీరయ్య, గంధం రవి,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

వేలేరు నవంబర్ 18(నిజంన్యూస్ )వేలేరు మండలంలోని కన్నారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక వేయడం జరిగింది. వేలేరు మండల అధ్యక్షుడు హన్మకొండ మనోజ్, అక్కన్నపేట్ మండల అధ్యక్షుడు జన్నె రవీందర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.గ్రామ శాఖ అధ్యక్షులు డప్పు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇరుగు సదానందం,వేల్పుల రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా జన్నే ప్రవీణ్ సంయుక్త కార్యదర్శి ఇల్లందుల రాజు, వడ్డూరి సంపత్, కార్యవర్గ సభ్యులు ఎర్రోళ్ల రాజు,సింగారపు రమేష్,బొల్లం బన్నీ, వడ్డూరి రాజయ్య, సోంపల్లి చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3పరీక్షలు



### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎం

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 18 (నిజం చెపుతాం)పటిష్ట బందోబస్తు మధ్య గ్రూప్ -3 పరీక్షలు పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ. వనపర్తి జిల్లా కేంద్రంలో నిన్న ఈ రోజు జరిగిన గ్రూప్- 3 పరీక్షల నిర్వాహణకు ఆయా కేంద్రాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ పరిశీలించారు.పరిక్ష సరళిని పరిక్ష కేంద్రాల వద్ద పటిష్ఠమైన పోలిసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం పరీక్షల నిర్వహణను పూర్తిచేశారు. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు కొత్తకోట, వనపర్తి సమీపంలోని విద్య సంస్థల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూశామన్నారు. పరీక్షలు పూర్తి అయిన తర్వాత పరీక్షల నిర్వహణ అధికారుల సూచన మేరకు అవసరమైన సామాగ్రితో పాటు, జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు పోలీసు అధికారులు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు.ఎలాంటి అవాంచీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగడానికి జిల్లా పోలీసుఅధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉన్నందున ఎస్పీ గారు అభినందించారు.ఎస్పీతో పాటు వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్,వనపర్తి సీఐ, క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.